



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 08-06-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 223 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## ప్రతి గ్రామంలోనూ విత్తనం నుంచి పంట అమ్మకం

- రైతు గ్రూపు బ్యాంకు ఖాతాలకు రూ.175 కోట్ల సబ్సిడీని సీఎం జమ
- ప్రతి అడుగులోనూ రైతన్నకు అండ
- ఆర్బీకే పరిధిలో సరసమైన ధరలకే..- రాబోయే రోజుల్లో 10,750 ఆర్బీకేల్లోనూ సేవలు..
- వైఎస్సార్ యంత్రసేవా పథకం రాష్ట్ర స్థాయి మెగా పంపిణీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి





**గుంటూరు** : వైఎస్సార్ యంత్రసేవా పథకం రాష్ట్ర స్థాయి మెగా పంపిణీలో భాగంగా 3800 ఆర్బీకే స్థాయి యంత్రసేవా కేంద్రాలకు 3,800 ట్రాక్టర్లు, 320 క్లస్టర్ స్థాయి యంత్ర సేవా కేంద్రాలకు 320 కంబైన్ హార్వెస్టర్ల పంపిణీ జరిగింది. గుంటూరులో రాష్ట్ర స్థాయి మెగా పంపిణీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. 5,260 రైతు గ్రూపు బ్యాంకు ఖాతాలకు రూ.175 కోట్ల సబ్సిడీని సీఎం జమ చేశారు.

గొప్ప కార్యక్రమమిది ఈ రోజు గొప్ప కార్యక్రమం జరుగుతుంది. ప్రతి గ్రామంలోనూ విత్తనం నుంచి పంట అమ్మకం వరకు ప్రతి దశలోనూ రైతుకు తోడుగా ఉండేందుకు రైతు భరోసా కేంద్రాలను ప్రతి గ్రామంలోనూ నిర్మించాం.

ఆర్బీకేలు ప్రతి అడుగులోనూ రైతుకు తోడుగా ఉంటూ.. విత్తనం సరఫరా నుంచి పంట కొనుగోలు [తరువాయి 2లో..

## ఏపీలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు అనుమతి

**అమరావతి** : ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. బదిలీలకు సంబంధించిన విధివిధానాలను ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 7వ తేదీ నుంచి 17వ తేదీ వరకు బదిలీల ప్రక్రియ చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఒకే చోట ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసిన వారు బదిలీలకు అర్హులుగా ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రంలో సాధారణ బదిలీలపై ఉన్న నిషేధాన్ని సడలిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అందుకు సంబంధించిన ఉత్తర్వులపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంతకం చేశారు. దీంతో ఉద్యోగుల సాధారణ బదిలీలపై అడ్డంకులు తొలిగిపోయినట్లు అయింది. జూన్ 17లోపు బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బదిలీలకు సంబంధించిన విధివాధానాలను ఖరారు చేస్తూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**మార్గదర్శకాలు**

**40శాతం కంటే అధిక వైకల్యం ఉన్న ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యం.**

**మానసిక వైకల్యం గల పిల్లలున్న ఉద్యోగులకు ప్రాధాన్యం.**

**కుటుంబీకులు దీర్ఘకాల వ్యాధులతో బాధపడితే బదిలీల్లో ప్రాధాన్యం.**

**కారుణ్య నియామకాల కింద నియమితులైన వితంతువులకు ప్రాధాన్యం.**

**వేర్వేరు ప్రాంతాల్లో పనిచేసే దంపతులకు బదిలీల్లో ప్రాధాన్యం.**

**జూన్ 18 నుంచి బదిలీలపై నిషేధం అమల్లోకి వస్తుందని ప్రభుత్వం ఆదేశాలు జారీ.**

## 'మాకు ప్రజలపై నమ్మకం ఉంది.. పొత్తులపై కాదు'

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి**

అమరావతి: గడప గడపకు కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంస్కరణలు, సంక్షేమం సాగుతోందని, రానున్న ఎన్నికలకలో ప్రజలు మళ్లీ వైఎస్సార్‌సీపీనే కోరుకుంటున్నారన్నారు. అదే సమయంలో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ 'మాకు మూడు ఆప్షన్లు' అంటూ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై సజ్జల స్పందించారు. పవన్ కల్యాణ్ అందుకున్న రాగానికి చంద్రబాబు ట్యూన్ కట్టారన్నారు. అయితే పొత్తులపై మాట్లాడే అవసరం తమకు లేదని సజ్జల తేల్చి చెప్పారు. 'పొత్తులపై మాట్లాడే అవసరం మాకేంటి. పొత్తులపై మాకు విశ్వాసం లేదు. మీరు సింగిల్‌గా వచ్చినా, పొత్తులతో వచ్చినా అభ్యంతరం లేదు. మాకు ప్రజలపై నమ్మకం ఉంది. ప్రజల ఎజెండాతో ముందుకెళ్తున్నాం. రెండేళ్ల [తరువాయి 2లో..

## రెండో అతిపెద్ద రిటైల్‌చైన్‌గా భారత్ మారింది

**భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా**



రాజమండ్రి : ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పష్టం చేశారు. దేశంలో అవినీతి రహిత పాలనను మోదీ అందిస్తున్నారని, 2014 తర్వాత దేశంలో సంక్షేమానికి పెద్ద పీట వేశారని తెలిపారు. రాజమండ్రిలో మంగళవారం సాయంత్రం జరిగిన బీజేపీ బహిరంగ సభలో జేపీ నడ్డా మాట్లాడుతూ.. 'చారిత్రాత్మక రాజమండ్రి నగరానికి రావడం సంతోషంగా ఉంది.చరిత్రలో రాజమండ్రికి ఎంతో ప్రాధాన్యత [తరువాయి 2లో..

## పోరస్ కంపెనీ కార్యకలాపాలు నిలిపివేత

**అచ్యుతాపురం** : ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ విషవాయువు లీకై సీడ్స్ కంపెనీలో పని చేస్తున్న సిబ్బంది అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) చర్యలు తీసుకుంది. గ్యాస్ లీకైన పోరస్ కంపెనీలో కార్యకలాపాలు నిలుపుదల చేస్తూ పీసీబీ ఛైర్మన్ ఏకే ఫరీదా ఆదేశాలు జారీ చేశారు. మళ్లీ ఉత్తర్వులు ఇచ్చేవరకు ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించొద్దని స్పష్టం చేశారు. కంపెనీలో విషవాయువు లీకవడం వల్ల 369 మంది అస్వస్థతకు గురయ్యారని పీసీబీ తెలిపింది. సాయంత్రంలోపు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) నివేదిక వస్తుందని.. ఆ తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఫరీదా వెల్లడించారు.

## 10వ తరగతిలో అధిక మార్కులు సాధించిన మున్సిపల్ విద్యార్థులను అభినందించిన మేయర్, కమిషనర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన మున్సిపల్ స్కూల్ విద్యార్థులను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ అభినందించారు. మంగళవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని వారి వారి ఛాంబర్లలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ మల్కాపురం హై స్కూల్లో చదివిన బి. షర్మిలకు 583 మార్కులు, మధురా నగర్ మున్సిపల్ హై స్కూల్లో చదివిన ఎం. ప్రియా సత్యశ్రీ కు 563 మార్కులు, కప్పరాడ మున్సిపల్ హై స్కూల్లో చదివిన సాయి భార్గవ కు 582 మార్కులు, వి. కుసుమ కుమార్ కు 580 మార్కులు సాధించారని తెలిపారు. వీరి తల్లి దండ్రులు నిరుపేద కుటుంబానికి చెందినవారని, వివిధ వృత్తులు చేసుకుంటూ పిల్లల్ని మున్సిపల్ స్కూల్లో చదివించారని తెలిపారు. ఇటువంటి ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ఉన్నత చదువులు చదివించేందుకు జివిఎంసి పరంగా సహాయ సహకారాలు అందిస్తామని, దాతలు ఎవరైనా ముందుకు వచ్చి విద్యార్థులకు ఉన్నత చదువులు చదివించేందుకు సహాయం చేసినట్లయితే వారి జీవితాల్లో వెలుగు నింపినవారమవుతారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, డిప్యూటీ ఇ.ఓ. శ్రీనివాస రావు, వైఎస్ఆర్ సిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.





# ప్లాస్టిక్ కాలుష్యంపై స్పెషల్ డ్రైవ్



మధురవాడ (విజయభాను న్యూస్) : పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్(సింగిల్ యూజ్ ప్లాస్టిక్) వస్తువులపై కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు నిషేధం విధించిందని అన్నారు. ప్రజారోగ్యానికి, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ నిషేధం పూర్తి స్థాయిలో అమలు జరగాలని, ప్లాస్టిక్ కవర్లు కు ప్రత్యమ్యాయంగా గుడ్డ, నార సంచులను వాడాలని జీవీఎంసీ కమిషనర్ డా.. లక్షిషా తెలియజేశారు. మంగళవారం ఆయన 5 మరియు 7వ వార్డుల కార్పొరేటర్లు మొల్లి హేమలత, పిల్లా మంగమ్మ వెంకటరావు లతో కలిసి కొమ్మధి రైతుబజార్ అలాగే పరిసర ప్రాంతాల్లో ఉన్న దుకాణ సముదాయాల్లో ఆయన చేశాపర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ డా.. లక్షిషా మాట్లాడుతూ సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధంకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా క్లాత్, జూట్, పేపర్ సంచులను వాడలన్నరు. ప్లాస్టిక్‌ను పూర్తిగా నిరోధించినట్లయితే భావితరాల వారికి మంచి పర్యావరణ%శీ% అందించగలుగుతామని తెలిపారు. నగరంలో ప్లాస్టిక్ అమ్మినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, ఎసిపి భాస్కర్ బాబు, ఎఎంఒహెచ్ డాక్టర్ కిషోర్, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీహరి, రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు సంతోష్, అప్పారావు, వార్డు సచివాలయ కార్యదర్శులు, స్థానిక నేతలు పిల్లా వెంకట రావు, మొల్లి లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ 9 తరగతి ప్రవేశానికి నలుగురు విద్యార్థులు ఎంపిక

మధురవాడ (విజయభాను న్యూస్) : 2022-23 విద్యాసంవత్సరంలో కొమ్మాది, జవహర్ నవోదయ విద్యాలయంలో 9 తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలను వెల్లడించారు ఇందులో మిగిలిన నాలుగు సీట్లకు గాను కనకరాజు అఖిలేష్, కుంచా వెన్నెల, పాత్రోడి గాయిత్రి, కొర్రా సంజనా రావు ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ కే.సంజయ్ తెలిపారు. ఈ మేరకు విద్యార్థులకు సమాచారం పంపిస్తామని ప్రిన్సిపాల్ చెప్పారు.

# జేపీ నడ్డా ఏపీకి అబద్ధాలను మోసుకొచ్చారు.. పోలవరం ఊసేది?

## మీడియాతో మాట్లాడిన పేర్ని నాని



తాడేపల్లి: ఢిల్లీ నుంచి వచ్చిన నడ్డా అబద్దాలను మోసుకొచ్చారని మాజీ మంత్రి పేర్ని నాని ఎద్దేవా చేశారు. ఏపీ అప్పులపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా చెప్పిందంతా అవాస్తవమేనని అన్నారు ఆయన. మంగళవారం సాయంత్రం తాడేపల్లిలో మీడియాతో పేర్ని నాని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ అప్పులపై జేపీ నడ్డా అవాస్తవాలు చెప్పారు. పరిమితికి మించి అప్పులు చేస్తే.. కేంద్రం ఏం చేస్తోందని పేర్ని నాని నిలదీశారు. నడ్డా ఏపీకి వచ్చేముందు ఆర్థిక మంత్రిని వివరాలు అడిగి తెలుసుకుని రావాల్సి ఉండాల్సిందని సూచించారు. "దేశ అప్పు రూ. 130 లక్షల కోట్లకు చేర్చిన ఘనత బీజేపీది. 80 లక్షల కోట్ల రూపాయల అప్పులను చేసింది బీజేపీ ప్రభుత్వం. ఇంటికో ఉద్యోగం ఇస్తానన్న మోదీ ఇచ్చారా? ప్రతి ఖాతాలో 15 లక్షలు వేస్తామన్న హామీని నేరవేర్చారా? కులాలు, మతాల పేరుతో దేశంలో రాజకీయం చేస్తున్నది ఎవరు? ఈడీ, ఐటీ దాడులతో ప్రతిపక్షాలను ఇబ్బంది పెడుతోంది ఎవరు?" అంటూ ప్రశ్నించారు పేర్ని నాని. ఏపీకి వచ్చిన జేపీ నడ్డా.. పోలవరం ప్రాజెక్టు గురించి ఒక్కమాటైన చెప్పారా? పెండింగ్ బిల్లులు ఎందుకు ఇవ్వలేదు? అని నిలదీశారు. ఆయుష్మాన్ భారత్ పుట్టకముందే.. ఏపీలో ఆరోగ్యశ్రీ ఉందని పేర్ని నాని గర్తుచేశారు.

మొదటి పేజీ తరువాయి

# ప్రతి గ్రామంలోనూ విత్తనం నుంచి పంట అమ్మకం



వరకూ తోడుగా నిలబడుతున్నాయి.

**ఆర్బీకే పరిధిలో సరసమైన ధరలకే...**

10,750 రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయం ఇంకా మెరుగుపర్చేందుకు, రైతుకు కావాల్సిన పనిముట్లన్నీ కూడా ఆ రైతు భరోసా కేంద్రాల్లోనే, అదే గ్రామాల్లోనే తక్కువ ధరలోనే వారికి అందుబాటులో వచ్చేందుకు రైతులతోనే గ్రూపులు ఏర్పాటు చేసి ఆ రైతులకే ప్రభుత్వం తరపున 40 శాతం రాయితీ ఇస్తున్నాం. మరో 50 శాతం రుణాలు తక్కువ వడ్డీకే బ్యాంకులతో మాట్లాడి మంజూరు చేయిస్తున్నాం. రైతులు గ్రూపులుగా ఏర్పడి కేవలం 10 శాతం డబ్బులు కడితే చాలు.. వాళ్లకు గ్రామంలో వ్యవసాయానికి ఉపయోగపడే ట్రాక్టర్లతో సహా ఉపకరణాలన్నీ కూడా ఆర్బీకే పరిధిలోనే సరసమైన ధరలకే అందుబాటులో ఉంచే గొప్ప కార్యక్రమానికి ఇవాళ శ్రీకారం చుట్టాం. ఇందులో భాగంగానే ఈరోజు రూ.2016 కోట్లతో ప్రతి ఆర్బీకే స్థాయిలోనూ రూ.15 లక్షలు విలువగల 10,750 వైఎస్సార్ యంత్రసేవా కేంద్రాలను స్థాపించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. ఇవి కాక వరి ఎక్కువగా పండించే 20 జిల్లాల్లో ఒక్కొక్కటి రూ.25 లక్షలు విలువ గల కంబైన్ హార్వెస్టర్లతో కూడిన 1615 క్లస్టర్ స్థాయి యంత్రసేవా కేంద్రాలను కూడా ఏర్పాటు చేయబోతున్నాం.

**రాబోయే రోజుల్లో 10,750 ఆర్బీకేల్లోనూ సేవలు..**

ఇవాళ ఆర్భీకే స్థాయి యంత్రసేవా కేంద్రాలకు 3800 ట్రాక్టర్లను అందజేస్తున్నాం. రాబోయే రోజుల్లో 10,750 రైతు భరోసా కేంద్రాలన్నింటికీ కూడా ఈ సేవలన్నీ విస్తరిస్తాయి. అందులో భాగంగా ఈ రోజు 3,800 ట్రాక్టర్లతో పాటు 1140 ఆర్బీకే స్థాయి యంత్ర సేవా కేంద్రాలకు ఇతర వ్యవసాయ యంత్రపరికరాలను కూడా అందిస్తున్నాం. క్లస్టర్ స్థాయి యంత్రసేవా కేంద్రాలకు 320 కంబైన్ హార్వెస్టర్ల పంపిణీ కూడా జరుగుతుంది. 5,260 రైతు గ్రూపుల బ్యాంకుల ఖాతాల్లోకి రూ.590 కోట్లు విలువచేసే సామాన్లుకు సంబంధించిన.... రూ.175 కోట్ల సబ్సిడీని కూడా ఈ కార్యక్రమంలోనే వారి ఖాతాల్లోకి బటన్ నొక్కి జమ చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా నేడు పంపిణీ చేస్తున్న వ్యవసాయ యంత్రపరికరాలన్నీ కలిపి ఇప్పటికి 6780 ఆర్బీకేల్లోకి, మరో 391 క్లస్టర్ స్థాయి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లకు దాదాపు రూ.700 కోట్ల విలువ గల ట్రాక్టర్లు, కంబైన్ హార్వెస్టర్లు, ఇతర వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేసినట్లవుతుంది. రాబోయే రోజుల్లో సంవత్సరం తిరక్క మునుపే రూ.2016 కోట్ల విలువ చేసే వ్యవసాయ పరికరాలను ఆర్బీకేల పరిధిలో రైతుల చేతుల్లో పెట్టబోతున్నాం. ఇవన్నీ దేవుడి చల్లని దీవెనలు, మీ అందరి చల్లని ఆశీస్సులతోనే సాధ్యమైంది. ఇంకా ఎక్కువ మంచి చేసే అవకాశం దేవుడు ఇవ్వాలని మనసారా కోరుకుంటూ... మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాను. ఒక చిన్న తేడాను గమనించమని ప్రతి రైతన్నను కోరుతున్నాను. ఇదే కార్యక్రమంలో భాగంగా గతంలో చంద్రబాబునాయుడు హయాంలో అరకొర ట్రాక్టర్లు ఇచ్చారు. అవి కూడా రైతులు ఎవరూ కూడా వాళ్లు ట్రాక్టర్ల ఆర్డర్లు ప్లేస్ చేయలేదు. మంత్రులు, ఎమ్మెల్యేలు, చంద్రబాబునాయుడు అంతా కలిసికట్టుగా ట్రాక్టర్ల డీలర్లతో స్కామ్‌లు చేశారు. అప్పటికీ ఇప్పటికీ తేడాను గమనించండి. ఈ రోజు ట్రాక్టర్ దగ్గర నుంచి ఏ పనిముట్టు కావాలన్నా నేరుగా రైతు ఇష్టానికి వదిలిపెట్టాం. రైతు ఏ ట్రాక్టర్‌నైనా తనకు నచ్చిన కంపెనీ, తనకు నచ్చిన పనిముట్టు తానే ఆర్డర్ ప్లేస్ చేస్తాడు. సబ్సిడీ ప్రభుత్వం రైతుకు ఇస్తుంది.

**అవినీతి లేకుండా..**

అందులో భాగంగానే ఇవాళ రూ.175 కోట్లు రైతుల ఖాతాల్లోకి జమ చేస్తున్నాం. అవినీతి లేకుండా ఏ రకంగా వ్యవస్థను క్లీన్ చేస్తున్నామో.. గమనించండి. గత ప్రభుత్వానికి ఇప్పటికీ తేడా చూడండి. ఇవాళ 175 ట్రాక్టర్ల మోడళ్లలో రైతులకు నచ్చిన మోడల్ కొనుగోలు చేసే అవకాశం ఇచ్చాం అని సీఎం జగన్ తన ప్రసంగం ముగించారు. అనంతరం రూ.175 కోట్ల సబ్సిడీ అమౌంట్‌ను కంప్యూటర్‌లో బటన్ నొక్కి నేరుగా రైతు గ్రూపుల ఖాతాల్లోకి జమ చేసిన సీఎం జగన్, వైఎస్సార్ యంత్రసేవా పథకంలో భాగంగా రాష్ట్ర స్థాయి మెగా పంపిణీని జెండా ఊపి ప్రారంభించారు.




# రెండో అతిపెద్ద రిటైల్ చైన్‌గా భారత్ మారింది

ఉంది. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంస్కరణలు తెచ్చారు. మోదీ హయాంలోనే దేశంలో పేదరిక తగ్గింది. అనేక సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరుతున్నాయి. ఆయుష్మాన్ భారత్‌తో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. భారత నుంచి 500 మిలియన్ డాలర్ల ఎగుమతులు జరుగుతున్నాయి. రెండో అతిపెద్ద రిటైల్ చైన్‌గా భారత్ మారింది. దేశంలో 2.5 కోట్ల గ్రామాలకు ఇంటర్నెట్ సేవలు. భారత్ అనేక రంగాల్లో ప్రగతి పథంలో వెళ్తోంది' అని తెలిపారు.

# 'మాకు ప్రజలపై నమ్మకం ఉంది.. పొత్తులపై కాదు'

సమయం ఉన్నా, పొత్తులపై వారే మాట్లాడుకుంటున్నారు.రోజుకో మాట మాట్లాడుతున్నారు. ఇప్పుడు మూడు ఆప్షన్లు అంటున్నారు. పవన్ కల్యాణ్ ఆప్షన్-1 సొంతంగా అధికారంలోకి రావడం అన్నారు. సొంతంగా అధికారంలోకి వస్తామనే నమ్మకం ఉంటే మిగతా ఆప్షన్లు ఎందుకు?' అని సజ్జల ప్రశ్నించారు.

# శిరీష ను వేధించడం సామాజిక న్యాయమా?

- స్వతంత్ర సమరయోధుల కుటుంబానికి చెందిన వ్యక్తి శిరీష
- బీసీ నాయకులను వేధించడం వైకాపా మానుకోవాలి
- విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రముఖ స్వతంత్ర సమర యోధుడు కీర్తిశేషులు సర్దార్ గౌతు లచ్చన్న మనవరాలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరీష సిబిసిఐడి పోలీసుల ద్వారా వేధించడం వలన వందల కిలోమీటర్లు సామాజిక న్యాయం నినాదం గురించి చేసిన బస్సు యాత్ర వేల కిలోమీటర్లు వెనక్కి పోయిందని విశాఖ పార్లమెంటరీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆరోపించారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ చైతన్యం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన నాయకురాలు సిరీష.సోషల్ మీడియా లో పోస్టింగ్ పెట్టినందుకు గౌతు శిరీష పై కక్ష సాధింపు చేస్తారా అని ప్రశ్నించారు.నోటీసు కూడా ఇవ్వకుండా ఆమెను ఏడు గంటలు స్టేషన్లో వుంచి మంచినీళ్లు కూడా ఇవ్వరా.బిసి నాయకులను వేధించడంలో జగన్ సెకండ్ వేవ్ మొదలు పెట్టారు.ఏపి సిఐడిని ఉపయోగించుకుని కక్ష సాధింపులకు పాల్పడుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కోసమా వేధింపులకోసమా.బిసి నాయకుల్ని వేధించే చర్యలు మానుకోవాలి.బిసి లను లక్ష్యంగా చేసుకుని పైశాచిక ఆనందం పొందుతున్నారు.సిఐడి అధికారులు ఏకపక్షంగా కేసులు నమోదు చేస్తున్నారు..గతంలో అచ్చెంనాయుడిని కూడా ఇదే రకంగా కక్ష సాధింపులకు గురిచేశారు. టెన్త్ పరిక్షా ఫలితాలు ఎప్పుడూ ఇంత దారుణంగా లేవు. పిల్లల్ని చదివించాలనే ఆలోచననుంచి టీచర్లు దూరమయ్యారు.టీచర్లకు తమ ఉద్యంగం పట్ల విరక్తి వచ్చేలా చేయబట్టే టెన్త్ ఫలితాలు దెబ్బతిన్నాయి.అందుకు పూర్తిగా ప్రభుత్వానిదే భాద్యత..ఈ సమావేశంలో విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్లప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిన విజయ్ కుమార్,మొల్లి పెంటి రాజు, ఎస్,రత్నం కాంత్,ఎర్రం శెట్టి కార్తీక్, ఊరుకుటి పైడ్రాజు తదితరులు పాల్గొన్నారు,

# జీవీఎంసీ జోన్2 లో బహిరంగ వేలం




మధురవాడ (విజయభాను న్యూస్) : జీవీఎంసీ వారి ఆదేశాలు మేరకు సోమవారం 13వ తేది మధ్యాహ్నం 12 గం..లకు జోన్-2 జోనల్ కార్యాలయం లో బహిరంగ వేలము నిర్వహించబడును అని జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ మేరకు జివిఎంసి జోన్- 2పరిదిలో ఉన్న 5 నుండి 13వార్డు లో ఉన్న 1 ) మధురవాడ రోజు వారి మార్కెట్,శనివారం వారపు సంత . 2 ) ముడసర్లోవ నందు గల ఐస్ క్రీం తోపుడు బళ్ళు 3 ) వార్డు నెం 13 లో ఉన్న ముడసర్లోవ కాంటీన్ 4 ) మధురవాడ జోన్ నందు వున్న ముడసర్లోవ, మిదిలపురి వుడా కాలనీ వద్ద గల ఫలసాయం 5 ) పి వి నరసింహ రావు కళ్యాణ మండపం 6 ) అరిలోవ లాస్ట్ బస్ స్టాప్ కళ్యాణమండపం 7 ) మారికవలస వార్డు నెం .5 లో ఉన్న రాజీవ్ గృహ కళ్యాణమండపం బహిరంగ వేలము నిర్వహించబడును అని అన్నారు.

కావున ఆశక్తి గల వారు ఈ యొక్క గుత్తలను బహిరంగ వేలముపాటలో పాడుకొనుటకు హాజరు కాగలరని తెలిపారు. మరిన్ని వివరాలకై సంబంధిత జోనల్ కార్యలములో రూ .200 / - చెల్లించి సేల్ నోటిఫికేషన్ ద్వార తెలుసుకోగలరనీ ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినికి 571 మార్కులతో ప్రథమ స్థానం



నక్క కుసుమ( 571) మండల స్థాయిలో ప్రథమ స్థానం

సబ్బవరం(విజయభాను న్యూస్) : ఉన్నత పాఠశాల10వ తరగతి పరీక్షలు 133మంది విధ్యార్ధులు హాజరు కాగా 75 మంది విద్యార్ధులు ఉత్తీర్ణత (56.3 శాతం) సాధించినట్లు ప్రధానో పాధ్యాయులు యస్.అప్పలరాజు తెలిపారు. పాసయిన విద్యార్థుల్లో 52 మంది ప్రథమశ్రేణి లోను, 17మంది ద్వితీయ శ్రేణి లోను, 6 గురు తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారన్నారు. 500 పైన మార్కులు 7గురు విద్యార్థులు సాధించారు.అసకపల్లి పంచాయితీ శివారు నక్కవానిపాలెం కు చెందిన నక్క కుసుమ 571 మార్కులతో ప్రథమ స్థానం లో నిలిచారు. అదే పంచాయితీ ఎరుకునాయుడుపాలెం కు చెందిన గవర గ్రీష్మ శ్రీ 555 మార్కులతో ద్వితీయ స్థానంలో, పంచదార్ల చైతన్య 536 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారన్నారు.

# ఆరిలోవలో గీతం ఉచిత దంత వైద్య శిబిరం





సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : గీతం దంత వైద్య కళాశాల మరియు ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆరిలోవలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ దంత వైద్య శిభిరంలో దాదాపు 120 మందికి పైగా స్థానిక ప్రజలు పాల్గొని దంత పరీక్షలు చేయించుకున్నారు. గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ డి.మనీష్, డాక్టర్ ఎ.సౌమ్య, డాక్టర్ టి.చెందన, డాక్టర్ టి.వంశీధర, డాక్టర్ టి.మాత్యూ, డాక్టర్ షన్ముఖరావు, డాక్టర్ ఎ.ప్రత్యూష, డాక్టర్ టి.సౌమ్య తదితరులు పాల్గొన్నారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి కో ఆర్డినేటర్‌గా కె.ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పదోతరగతి ఫలితాల్లో మదర్ పబ్లిక్ స్కూల్ ప్రభంజనం



స్కూల్ టాపర్ లను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రమణ

సబ్బవరం (విజయభాను న్యూస్) : మండలంలోని10వ తరగతి పరీక్షల్లో ప్రభంజనం సృష్టించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కె.రమణ మాట్లాడుతూ తమ పాఠశాల నుండి 53 మంది విధ్యార్ధులు హాజరు కాగా 52 మంది విధ్యార్ధులు ఉత్తీర్ణత (98శాతం) సాధించినట్లు తెలిపారు.పాసయిన విద్యార్థుల్లో 49 మంది ప్రథమశ్రేణి లోను,ఇద్దరు విద్యార్థులు ద్వితీయ శ్రేణి లోను విద్యార్థి తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించా రన్నారు. 500 పైన మార్కులు 17 మంది విద్యార్థులు సాధించారన్నారు. తమ పాఠశాలకు చెందిన దొగ్గ మోహిత్ 575 మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థానం లో నిలిచారన్నారు. డి.స్వాతి (568),ఎం.పూజిత (560), ఎ.ఎం. యస్వంత్ (556)కె. మనోజ్ (552) లు మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టాపర్ లను కరస్పాండెంట్ కె.రమణ అభినందించారు.

# వలస కూలి మృతి?

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభాను న్యూస్) : మండలంలోని గన్నెల పంచాయితీ పరిధిలో కాగువలస గ్రామం యువకుడు కిలోబుద్ర. 35 వివరాల్లోకి వెళితే గన్నెల పంచాయతీ కాగు వలస గ్రామానికి చెందిన మృతుని బుద్రా కు ఇద్దరు భార్యలు ముగ్గురు చిన్న పిల్లలు కలరని బంధువులు తెలిపారు బంధువులు తెలిపారు కుటుంబపోషణ నిమిత్తం వలస వెళ్లి నిండుప్రాణం పోగొట్టుకోవడం బాధాకరమని బంధువులు తెలిపారు మృతునికి స్వగ్రామమైన కాదు వలస భూస్థాపన కార్యక్రమానికి తీసుకువస్తున్నట్లు బంధువులు తెలిపారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# 9 నుండి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి తిరు కళ్యాణోత్సవాలు

విశాఖపట్నం : పోర్టు ఏరియా లోని శ్రీ శృంగమణి పర్వతంపై వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవాలు ఈనెల 9వ తేదీ నుండి 15 వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రికను ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బండారు ప్రసాద్, అర్చకులు శ్రీనివాసశర్మలు సోమవారం దేవదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ బి.సుజాతకు అందజేశారు. ఈ సందర్భంగా ఈఓ ప్రసాద్ మాట్లాడుతూ పోర్టు ట్రస్ట్ సహకారంతో ఈ మహోత్సవాలను కమనీయంగా నిర్వహిస్తామన్నారు.

# ఘనంగా రౌతు దాలినాయుడు, దేవుడుమ్మల వర్ధంతి



పరవాడ (విజయభాను న్యూస్) : జివిఎంసి 79 వ వార్డ్ పరిధి దేశపాత్రుని పాలెం మరియు లంకెలపాలెం లో మన 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ తల్లి దండ్రుల రౌతు దాలినాయుడునరియు దేవుడుమ్మల 17 వ వర్ధంతి కార్యక్రమము ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి ,విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ హాజరై చీరల పంపిణీ కార్యక్రమం మరియు అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా రౌతు కుటుంబీకులు మంచి కార్యక్రమం చేస్తున్నారు అని ,ప్రతి ఒక్కరికి సేవాభావం అలవాటు కావాలని ఇంత మంచి కార్యక్రమాన్ని గత 17 సంవత్సరాలుగా చేస్తున్నవారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో...

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస్ , కార్పొరేటర్లు మొల్లి ముత్యాల, సేనాపతి వసంత శంకర్ రావు బల్ల శ్రీనివాస్ రావు ,పులి లక్ష్మీబాయి, గంధం శ్రీనివాస్ , ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ గ్రామ పెద్దలు, నాయకులుర తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ లో శత శాతం ఫలితాలు సాధించిన సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : పదవ తరగతి పరీక్షల్లో స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించడమే కాకుండా ముప్పయి నాలుగు మంది విద్యార్థులు హాజరు కాగా ముప్పయి నాలుగు మంది పాస్ అయ్యారని 13 మందికి ఐదు వందలకు పైగా మార్కులు 14 మందికి నాలుగు వందలకు పైగా మార్కులు 7 గురు కి మూడు వందలు కి పైగా మార్కులు వచ్చాయనీ స్కూల్ హెచ్.ఎం.మేరీ జుడిన్ శాంతి పరీక్ష కు హాజరైన విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉతిర్ణత సాధించడం ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. మొదటి మూడు స్థానాలు అడిదం. వెంకట కామేశ్వర సూర్య ప్రణీత్ 558/600 మార్కులు మాదా బత్తుల పూజిత 557/600 , బాడిత బోయిన కీర్తన 550/600లు సాధించారనీ తెలిపారు.





# పదవ తరగతి పరీక్షలలో సత్తా చాటిన ది సన్ స్కూల్ విద్యార్థులు







భీమునిపట్నం(విజయభాను న్యూస్): బ్యాంక్ కోలని ఉన్న ది సన్ స్కూల్ లో 135 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 550 కి పైగా మార్కులు 41 మందికి 500 కి పైగా మార్కులు 75 మంది సాధించారని ది సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాస్ తెలిపారు. జీ వెన్నెల కు 593, షేక్ షేహ నాజ్ కి 591 మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్డులను ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

# వ్లావాలో నూతన కార్యవర్గం

## వ్లావా అధ్యక్షులుగా నరసింహరాజు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మురళీనగర్ విజయలక్ష్మి అపార్టుమెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో అన్యూవల్ జనరల్ బాడీ మీటింగ్ జరిగినది. కొత్త కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగింది అని ప్రముఖ సీనియర్ న్యాయవాది సాహిణీ రమేష్ విలేకర్లకు తెలియజేశారు. ఈ విజయలక్ష్మి అపార్టుమెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో నేను సైతం ఒక సేవకుడిని. సేవలు అందించుచున్నానని, మా అపార్టుమెంటుకు సేవలు అందించడం నా స్వర్గీయ తల్లిదండ్రులకు సేవ చేసిన అనుభూతి కలుగుచున్నది. ఈ కమిటీలో నన్ను సీనియర్ న్యాయవాదిగా కాకుండా కమిటీ జాయింట్ సెక్రటరీగా కల్పించడం నాకు ఎంతో ఆనందకరం అని కొనియాడారు. అదేవిధంగా కమిటీ అధ్యక్షులు ఎంవిఎఎన్ రాజు నాకు ఇంతపెద్ద బాధ్యత ఇచ్చినందకు నాకు ఎంతగానో గర్వకారణంగా వుంది. నాకు కమిటీ కుటుంబంగా వుంది. నా శ్వాస ఉన్నంతవరకు విజయలక్ష్మి అపార్టుమెంట్‌ను నా కన్నతల్లిగా చూసుకుంటానని తెలిపారు. అదేవిధంగా 25మంది సభ్యులతో కూడిన కమిటీలో నూతన కార్యవర్గంను ఈ క్రింది విధంగా ఎన్నుకొన్నారు. మరియు డి.వెంకటేశ్వరరావు కార్యక్రమంను సక్రమంగా జరిపారు.

**ప్రెసిడెంట్ : ఎం.వి.ఎ.ఎన్.రాజు**
**వైస్ ప్రెసిడెంట్ : ఎండి మోహిద్దీన్**
**సెక్రటరీ : కెవిన్ అడామ్స్**
**జాయింట్ సెక్రటరీ : సాహిణీ రమేష్**
**ట్రెజరర్ : టి.నీలయ్య**

ఈ నూతన కార్యవర్గంలో వైస్ ప్రెసిడెంట్ మోహిద్దీన్ మాట్లాడుతూ అపార్టుమెంట్‌ను ఒక ఆధునీకరంగా చేయాలి.

నాకు ఎంత బిజీగా వున్న ప్రతిరోజు కనీసం కొంత సమయం ఈ కమిటీకి సేవలు అందిస్తానని కొనియాడారు. మేము ఒక కుటుంబంగా పనిచేస్తామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, 25 ఫ్లాట్ సభ్యులు పాల్గొన్నారు.

# 27వ వార్డ్ శానిటరీ ఇన్స్పెక్టర్ యెల్లపు శ్రీనివాసరావు పర్యవేక్షణలో ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ర్యాలీ




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : 27వ వార్డ్ శానిటరీ ఇన్స్పెక్టర్ యెల్లపు శ్రీనివాసరావు పర్యవేక్షణలో ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ర్యాలీ వార్డు పరిది శ్రీనగర్, ద్వారాకనగర్ ప్రాంతాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి పాల్గొని రామాటాకిస్ ఏరియా లో పువ్వుల మార్కెట్, శ్రీనగర్ ఏరియాలో కూరగాయల మార్కెట్, నెహ్రూబజార్ లో చేప,మాంసం, కాయకూరల విక్రయదారులు, కొనుగోలు దారులుకు మరియు రోడ్లపై ఉన్న చిరు వ్యాపారస్థులు ప్రతిఒక్కరికి ఒకసారి వాడే ప్లాస్టిక్ సంచులు వల్ల వచ్చే ఇబ్బందులను విక్రయదారులుకు, వినియోగదారులకు ఆయన క్లుప్తంగా వివరించారు. ఇప్పటి నుంచి ప్రతిఒక్కరు గుడ్డ సంచులు మాత్రమే వినియోగించాలని ఒకసారి వాడే ప్లాస్టిక్ సంచులును పూర్తిగా నిషేధించాలని ఆయన కోరారు.

ఇక పై ఎవరు వాడిన సంబంధిత అధికారులు తీసుకునే చర్యలకు బాధ్యులు అవుతారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ యెల్లపు శ్రీనివాసరావు, సచివాలయం అడ్మిన్ భవ్యశ్రీ, వార్డ్ టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శివప్రసాద్, వెంకన్న, ఆశిష్ , శానిటరీ కార్యదర్శులు, ఇమినిటీ ఇతర కార్యదర్శులు, శానిటరీ సూపర్ వైజర్ లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



ములగాడ (విజయభాను న్యూస్): మల్కాపురం పోలీస్టేషన్ పరిధి శ్రీహరిపురం ప్రధాన రహదారి వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మంగళవారం జరిగిన ఈ ఘటన పై స్థానికులు , మల్కాపురం సి ఐ కూన దుర్గాప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకార... స్టేషన్ పరిధి జీవీఎంసీ 62వ వార్డ్ అల్లూరి సీతారామరాజు నగర్ ప్రాంతానికి చెందిన పిలక మధు కరాటే లో విద్యార్థులకు శిక్షణ ఇస్తుంటాడు. దింట్లో భాగంగా ఉదయం జింక్ మైదానంలో విద్యార్థులకు కరాటే లో శిక్షణ ఇచ్చి తిరిగి ఇంటికి వెళుతుండగా శ్రీహరిపురం ప్రధాన మార్గం మధ్యలో ముందు వెళ్తున్న రూట్ నెం 400 ఆర్ టి సి బస్సు ను తప్పించబోయి ప్రమాదానికి లోనయ్యాడు. దింతో కిందపడడం వలన తలకు బలమైన గాయాలవడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. విషయం తెలుసుకున్న మల్కాపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కె జి హెచ్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు మల్కాపురం పోలీస్టేషన్ సి ఐ దుర్గా ప్రసాద్ తెలిపారు.


# విజయభాను సంపాదకీయం

## ఆధార్‌కు భద్రతేది?

ఆధార్ వినియోగంపై ప్రజానీకంలో నెలకొన్న భయాలు, అనుమానాలు కొత్తేమీ కాదు. కాదు. వీటిని ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వం కొట్టిపారేస్తూ వచ్చింది. ఆధార్‌లో సమాచారం అత్యంత గోప్యంగా ఉంటుందని, దుర్వినియోగం చేయడానికి అవకాశమే లేదని అత్యున్నత న్యాయస్థానానికి సైతం నివేదించింది. ఆధార్ తప్పనిసరి కాదని కూడా పేర్కొంది. ఆచరణలో మాత్రం ఆధార్ వాడనిదే రోజు గడవని స్థితికి తీసుకు వచ్చింది. ఈ నేపథ్యంలోనే మే 27వ తేదిన యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యుఐడిఎఐ) జారీ చేసిన హెచ్చరిక దేశ వ్యాప్తంగా కలకలం రేపింది. ఆధార్ వినియోగంపై ప్రజానీకంలో ఉన్న భయాలను రెట్టింపు చేసింది. యుఐడిఎఐకి చెందిన బెంగళూరు ప్రాంతీయ కార్యాలయం ఈ నోటిఫికేషన్‌లో సాధారణ ఆధార్ కార్డుకు బదులు మాస్క్‌డ్ ఆధార్ కార్డును మాత్రమే ప్రజలు వినియోగించాలని సూచించింది. మాస్క్‌డ్ కార్డులో ఆధార్ నంబర్‌లోని చివరి నాలుగు అంకెలు మాత్రమే ఉంటాయి. ఫోటోతో పాటు ఇతర వివరాలు కనిపించవు. వ్యక్తుల ధృవీకరణకు చివరి నాలుగు అంకెలు మాత్రమే సరిపోతాయని, పూర్తి నంబర్ అవసరం లేదని, మాస్క్‌డ్ కార్డును వాడటం వల్ల దుర్వినియోగానికి అసలు అవకాశం ఉండదని, వ్యక్తిగత గోప్యతను కాపాడుకోవడం సాధ్యమవుతుందని పేర్కొనడం సంచలనం రేపింది. పూర్తి నంబర్‌తో పాటు ఇతర వివరాలు నమోదైన సాధారణ ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలనే ఇప్పటివరకు దేశ వ్యాప్తంగా ప్రజానీకం వాడుతండటంతో దేశ వ్యాప్తంగా గగ్గోలు ప్రారంభమైంది. దీంతో రంగంలోకి దిగిన కేంద్రం ఆ నోటిఫికేషన్‌ను తప్పుగా అర్థం చేసుకున్నారని, అందువల్ల ఉపసంహరించుకుంటున్నామని ప్రకటించింది. నోటిఫికేషన్‌ను అయితే ఉపసంహరించుకుందిగానీ, ఇంత అకస్మాత్తుగా ఆ తరహా హెచ్చరిక ఎందుకు చేయాల్సి వచ్చిందో కేంద్రం వివరించలేదు. అలాగే ప్రజల్లో వ్యక్తమవుతున్న భయాందోళనలను దూరం చేసే ప్రయత్నమూ చేయలేదు.

నిజానికి ఆధార్ కార్డును ప్రభుత్వం ప్రవేశ పెట్టినప్పటి నుండి ఈ తరహా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దానికి తగ్గట్టుగానే ఆధార్ డేటా బేస్‌ను దుర్వినియోగం చేసిన సంఘటనలు, కొన్ని కార్పొరేట్ సంస్థలకు మార్కెట్‌లో విక్రయించిన సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. కెవైసి వివరాలను కూడా దుర్వినియోగం చేస్తూ నేరాలకు ఉపయోగిస్తున్న ఉదంతాలు ఇటీవల చోటుచేసుకున్నాయి. ఈ సమాచారాన్ని ఉపయోగించే బ్యాంకు ఖాతాల్లో ఉన్న మొత్తాన్ని కూడా స్వాహా చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇంతకన్నా పెద్ద మోసాలను యుఐడిఎఐ స్వయంగా కూడా నమోదు చేసింది. బయోమెట్రిక్స్‌ను కూడా చౌర్యం చేసి లబ్ధిదారులకు అందవలసిన ఆర్థిక సహాయాన్ని పెద్ద మొత్తంలో కాజేస్తున్న ఘనులు కూడా ఇటీవల కాలంలో పెరుగుతున్నారు. ఈ తరహా మోసాలు రోజురోజుకి పెరుగుతున్నాయి. వివిధ రూపాల్లో ఆధార్ డాటా నుండి లీకైన సమచారంతో ఇంటర్‌నెట్ నిండిపోతోంది. ఇది వ్యక్తి గోప్యతకు గొడ్డలిపెట్టుగా మారుతోంది.

ఆధార్‌ను విచక్షణా రహితంగా వినియోగించడం వల్ల చోటుచేసుకునే దుష్పరిణామాలపై యుఐడిఎఐ సందిగ్ధంలో ఉన్నట్లు కనిపిస్తోంది. తాజా నోటిఫికేషన్ జారీ, ఉపసంహరణలకు ముందు కూడా అటువంటి తడబాటు సంఘటనలు ఆ సంస్థలో చోటుచేసుకున్నాయి. ఆధార్ భద్రతకు సంబంధించి యుఐడిఎఐ లోనే భిన్నాభిప్రాయాలు వున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒక గ్రూపు ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో వత్తాసు పలుకుతూ ఆరు నూరైనా ఆధార్‌ను అన్ని రకాల సేవలకు, కార్యక్రమాలకు అనుసంధానించాలని వాదిస్తుండగా, ఆధార్ వల్ల చోటుచేసుకునే దుష్పరిణామాలను ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని, అనుసంధానాన్ని వారి ఇష్టానికి వదిలేయాలని మరో గ్రూపు వాదిస్తోంది. అత్యున్నత స్థాయి సంస్థలో నెలకొన్న ఈ తరహా విభేదాల వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు. ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని రహస్యంగా కాపాడటం, వారి గోప్యత హక్కుకు భంగం కలిగించకుండా చూడటం కేంద్ర ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత! ఆ బాధ్యతను కూడా విస్మరించడం క్షమార్హం కాని నేరం! ఇప్పటికైనా ఆధార్ డేటా దుర్వినియోగం చేయడాన్ని ప్రభుత్వం పూర్తి స్థాయిలో అడ్డుకోవాలి. ఆ దిశలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి.



విజయవాడలో స్వాత్మానందేంద్ర స్వామిని కలిసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు అజయ్ కల్లాం



విజయవాడలో విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామిని కలిసిన దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనిల్ కుమార్ సింఘాల్.

## 25న సీబీఐటీలో మెగా జాబ్‌మేళా

చాపాడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 25న స్థానిక చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటీ)లో 100 ప్రముఖ కంపెనీలతో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నారు. సోమవారం సీబీఐటీ కాలేజీలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి జాబ్‌మేళా నిర్వహణకు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇప్పటికే గుంటూరు, తిరుపతి, వైజాగ్ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించామన్నారు. ఈక్రమంలో జిల్లా ప్రజల కోసం సీబీఐటీలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 11న రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో మెగాజాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తామన్నారు. మేళాలో ఆయా కంపెనీలకు చెందిన 300 మంది హెచ్‌ఆర్‌లు తమ ప్రతినిధులతో పాల్గొని ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థుల అర్హతలను బట్టి ఉద్యోగ ఎంపిక పడతారన్నారు. అభ్యర్థులు వెబ్‌సైట్‌లో తమ పేర్లు నమోదు చేసుకుని డైరెక్ట్‌గా జాబ్‌మేళాలో పాల్గొనవచ్చన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీబీఐటీ కరస్పాండెంట్ వి.జయచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ డా.జి.శ్రీనివాసులరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మండల అధ్యక్షులు తెలిదేల లక్షుమయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# కవి సమయం

## దుష్టులకు దూరంగా వుండవలెను

దుష్టులతో స్నేహం చేస్తే మనకూ అదే విధమైన పేరు వస్తుంది. మీరు మంచివారయినా మీ సావాసగాళ్ళు చెడ్డవారైతే మిమ్మల్ని కూడా చెడ్డవారిగానే ఈ లోకం పరిగణిస్తుంది. తాడిచెట్టు క్రింద కూర్చుని పాలు త్రాగినా కల్లు తాగుతున్నాడనే అంటారు. అంటే దుష్టుల ఛాయకు అంత చెడ్డపేరు వుందన్నమాట. చెడ్డవారితో స్నేహం మొదలు బాగానే వుంటుంది. కానీ చివరకు వ్యసనాలను, అనేకమైన ఇతర దుర్గుణాలనూ నేర్పిస్తుంది. కాబట్టి చెడ్డవారికి దూరంగా వుండటం మంచిది. ఈ విషయాన్ని ఓ వేమన పద్యం ద్వారా విందాం.

'కానివానితోడు గలసి మెలుగుచున్న
గానివానివలెనె కాంతురవని
తాడిక్రిందుబాలు త్రాగిన చందమౌ
విశ్వదాభిరామ వినురవేమ'

... రచయిత


వడ్లమాని అన్నపూర్ణ

# పంచాంగం

మాసం : జ్యేష్ఠ; తిథి : నవమి తె.3.09; ఉత్తర రా.12.08; ఉ.వ.6.53ల 8.31.

బుధవారం 08-06-2022

a **మేషం** : కొంతమంది సూటిపోటి మాటలు పడటం వల్ల మానసిక ఆందోళనకు గురవుతారు. పాత వస్తువులను కొని ఇబ్బందులను ఎదుర్కొంటారు. ట్రాన్స్‌పోర్టు, ట్రావెలింగ్ రంగాల వారికి కలిసిరాగలదు. దూర ప్రాంతాలకే చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. b **వృషభం** : ధనం ఏమాత్రం నిలబెట్టలేక పోయినా ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. అకాల భోజనం, ప్రశాంతత లోపం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో సమస్యలు తలెత్తుతాయి. రిజిస్ట్రేషన్లకు ఇది అనువైన సమయం కాదు. c **మిథునం** :మీరు చేసే పనులకు బంధువుల నుంచి విమర్శలు, వ్యతిరేకత ఎదుర్కొనక తప్పదు. ముఖ్యులకు బహుమతులను అందజేస్తారు. రాబోయే కాలంలో ఖర్చులు, అవసరాలు మరింత పెరిగేందుకు ఆస్కారం ఉంది. నిరుద్యోగులకు ఉపాధి పథకాలు సంతృప్తికరంగా సాగుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండటం మచిది. d **కర్కాటకం** : ప్రముఖులను కలుసుకుని బహు మతులను అందజేస్తారు. మధ్యవర్తిత్వం వహించుట వల్ల ఇబ్బందులను ఎదుర్కొం టారు. మీలోని శక్తిసామర్థ్యాలు ద్విగుణీకృతమయ్యే అవకాశం దక్కుతుంది. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో వారికి ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ధన లబ్ధి పొందుతారు. e **సింహం** : ప్రైవేటు సంస్థలలోని వారికి ప్రతి విషయంలోనూ ఓర్పు , లౌక్యం అవసరం. మీ అభిరుచులకు తగిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. విదేశాలకు వెళ్లడానికి చేయు యత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు పనివారితో చికాకులు ఎదురవుతాయి. ఉద్యోగస్తుల హోదా పెరగడంతో పాటు... బరువు బాధ్యతలు అధికమవుతాయి. f **కన్య** :ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు అనుకూలిస్తాయి. స్త్రీలకు షాపింగ్, వ్యవహారాలలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు బోగస్ ప్రకటనలు, కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్త అవసరం. గృహంలో చికాకులు తొలగి ప్రశాంతత నెలకొంటుంది. మీ సంతానం కోసం ధనం బాగా వ్యవం చేయవలసి వస్తుంది. g **తుల** : ఇప్పటివరకు విరోధులుగా ఉన్న వ్యక్తలను సుముఖం చేసుకోగలుగుతారు. ప్రేమికులు పెద్దల ఆగ్రహావేశాలకు గురికావలసి వస్తుంది. వాహన చోదకులకు ఆటంకాలు తప్పవు. బంధు మిత్రులతో మనస్పర్థలు తలెత్తు తాయి. చేతి వృత్తి వ్యాపారులకు లాభదాయకం. రాజకీయ రంగాల వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. h **వృశ్చికం** : ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తినిస్తాయి. మిత్రుల కారణంగా మీ కార్యక్రమాలు మార్చుకోవలసి వస్తుంది. బంధువుల రాక వల్ల ఖర్చులు అధికమవుతాయి. సిమెంట్, ఇసుక, ఐరన్, కలప వ్యాపారులకు పురోభివృద్ధి. i **ధనుస్సు** :వ్యాపారాల్లో నూతన భాగస్వాములను చేర్చుకునే విషయంలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యం తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. విద్యార్థుల ఆలోచనలు పక్కదారి పట్టే ఆస్కారం ఉంది. దైవ కార్య క్రమాలకు కుటుంబీకులతో ఉల్లాసంగా గడుపుతారు. j **మకరం** : ఉద్యోగస్తుల శక్తి సామర్థ్యాలను అధికారులు గుర్తిస్తారు. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్నతనంగా భావించకండి. విద్యా, వైజ్ఞానిక విషయాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విలాస వస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అధికారుల నుంచి అభ్యంతరరాలెదుర్కోవలసి వస్తుంది. k **కుంభం** :చిన్నాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. మీ జీవిత భాగస్వామి సలహా తీసుకోవడం శ్రేయస్కరం. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. ప్రైవేటు సంస్థలలోని వారికి ఓర్పు, నేర్పు పరీక్షా సమయం. అనవసరపు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. రుణ యత్నాలు వాయిదా పడతాయి. దూర ప్రయాణాలు విసుగు కలిగిస్తాయి. L **మీనం** : వ్యాపారంలో పెరిగిన పోటీని తట్టుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తారు. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. రుణ బాధలు తొలగుతాయి. నిరుద్యోగులకు ఇంట ర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం. పత్రాలకు సంబంధించిన విషయాలలో ఏకాగ్రత ముఖ్యం. ఉద్యోగస్తులకు అదనపు బాధ్యతలను స్వీకరిస్తారు.



# అన్వేషకులు

## సంకీర్తన

లోకం శోకమయం అని గుర్తించిన బుద్ధుడు, దాన్ని తొలగించేందుకు మార్గాన్వేషణ సాగించాడు. దుఃఖం చీకటిలాంటిది. దూషించినా, శపించినా, పోట్లాడినా అది పోదు. చిరుదివ్వె వెలిగిస్తేనే అంథకారం తొలగుతుంది. కాంతికి రణాలే లోకాన్ని సంతోషంతో నింపుతాయి.

అన్ని దుఃఖాలకు మూలకారణం కోరికలని బుద్ధుడు కనుగొన్నాడు. చుట్టుముట్టిన కాంక్షల కారుచీకటి తొలగేలా, మానవాళికి దివ్యమైన మార్గం చూపే దివ్వెను వెలిగించాడు. స్వార్థం, అహంకారం ఉన్నచోట శాంతి అనేకాంతి కిరణానికి చోటు వుండదు. లోకానికి దారిచూపిన మహాత్ములందరూ, ముందుగా తమలోని తిమిరంతో సమరం చేసినవారే. బుద్ధుడిలా కఠోరదీక్ష వహించి, మార్గాన్వేషకులుగా మారినవారే. వారు లోకం సుఖసంతోషాల కోసం తమ సుఖాల్ని వదులుకున్నారు. ప్రకృతి ధర్మాల్ని అసాంతం పరిశీలించారు. చావు పుట్టుకల గుట్టు తెలుసుకున్నారు. శ్రీకృష్ణ భగవానుడు 'గీత' ద్వారా అందించిన సందేశం అదే. ఆధునిక యుగంలో స్వామి రామతీర్థ ఇచ్చిన సమాధానం అదే!

రామతీర్థ రుషీకేశ్‌లో ఉన్నప్పటి సంఘటన ఇది. ఒకరోజు ఆయన బంధువు దుఃఖిస్తూ అక్కడికి వెళ్లాడు. ఆయన ప్రశ్నార్థకంగా చూశారు. ఇంకేముంది నాయనా! అంతా అయిపోయింది. మీ గ్రామం మురళీవాలాలో వుండే నీ కుమారుడు చనిపోయాడు' అన్నాడా బంధువు.

స్వామిలో ఎలాంటి చలనం కనిపించలేదు. 'గాలి వీస్తుంటుంది. నీరు ప్రవహిస్తుంటుంది. అవి ఎంత సహజమో, చావు పుట్టుకలు సైతం అంతే. ఈ సహజ పరిణామానికి నువ్వుగాని, నేను గాని విలపించడం ఎందుకు' అని ప్రశ్నించి ఆయన తిరిగి ధ్యానంలోకి వెళ్లిపోయారు. ప్రకృతి పరమ రహస్యాన్ని విజ్ఞాన శాస్త్రవేత్తలా, ఆధ్యాత్మిక తత్వవేత్తా తెలుసుకోగలడని ఆయన నిరూపించారు.

జపాన్, ఇంగ్లాండ్, ఈజిప్ట్, అమెరికా దేశాల్లో పర్యటిస్తూ రామతీర్థ సత్యాన్వేషణ కొనసాగించారు. 'కార్యసిద్ధి కావాలంటే ముందుగా మనసు చైతన్యవంతం కావాలి. నిరంతర నదీ ప్రవాహంలా అది మారాలి' అని ఆయన తేటతెల్లం చేశారు.

సత్యాన్వేషకులకు తరచుగా గురువులు తారసపడతారు. 'అందరికంటే నేనే గొప్ప, ఎవరి నుంచి ఏమీ నేర్చుకోవాల్సిన అవసరం లేదు' అని భావించేవారికి ఎక్కడా గురువు లభించడు. జీవితానుభవాలతో పండిపోయిన వృద్ధుల్లో పలువురు 'తెలుసుకోవాల్సింది చాలా ఉంది' అనే సత్యాన్ని గ్రహిస్తారు.

రవీంద్రనాథ్ ఠాగూర్ బాల్యం నుంచే కవితలు రాసేవారు. ప్రకృతిని మనోహరంగా వర్ణించేవారు. ఓ రోజు ఓ బంధువు 'నీ భాష బాగుంటుంది. నీ కవిత్వం వినడానికి ఇంపుగా వుంటుంది. అందులోని భావాల్ని నువ్వు అనుభవాల్ని బట్టి రాస్తున్నావా, లేక కల్పనలా' అని సూటిగా ప్రశ్నించాడు. అవన్నీ కల్పనలు కావడంతో, ఠాగూర్ సమాధానం ఇవ్వలేదు. ఆ బంధువు ఒక నవ్వు నవ్వి వెళ్లిపోయాడు.

ఆ తరువాత ఒకనాటి సాయంత్రం ఠాగూర్ సముద్రతీరానికి షికారుకెళ్లారు. అక్కడ సూర్యుడు సముద్రజలాల్లో తళతళలాడుతూ ప్రతిఫలిస్తున్నాడు.

సముద్రం ఇవతల ఉన్న ఒక గుంటలోని నీటిలోనూ సూర్యకిరణాల కాంతి పడటాన్ని ఆయన చూశారు. 'నా అన్వేషణ ఫలించింది. పరమేశ్వరుడి ప్రతిబింబాన్ని ప్రతిచోటా దర్శించవచ్చు అనే సత్యం గ్రహించాను' అనుకుంటూ తిరిగి ఇంటికి వెళ్లిపోయారు. ఆనాటినుంచి ఠాగూర్ రాసిన కవితల్లో ప్రకృతి వర్ణనతో పాటు దైవతత్వం ప్రతిఫలించడం మొదలైంది.

ఇదే సత్యం భాగవతం వంటి పురాణగాథల్లోనూ కనిపిస్తుంది. మహర్షులు తమ ఆధ్యాత్మిక అనుభవాల్ని, అన్వేషణ ఫలితాల్ని పురాణాల రూపంలో వెల్లడించారు. అనంతర కాలంలో, ఆధునిక మేధావులు మళ్లీ అన్వేషణ సాగించడం ద్వారా అవే సత్యాల్ని తిరిగి ఆవిష్కరించారు!

# పదోతరగతి లో 71.3 శాతం ఉతీర్ణత

సబ్బవరం (విజయభాను న్యూస్) : మండలంలోని పదోతరగతి విద్యార్థులు 71.3 శాతం సాధించినట్లు స్థానిక ఎంఈఓ టి. మధుమూర్తి తెలిపారు.మండలంలో 948 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా 676 మంది విద్యార్థులు ఉతీర్ణత సాధించినట్లు తెలిపారు. అందులో సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్ష కు 133 మంది విధ్యార్థులు హెజరు కాగా అందులో 75 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 56.3 శాతం సాధించగా, రావలమ్మపాలెం జెడ్పి హైస్కూల్ నుండి 70మంది విద్యార్థులు హాజరు కాగా 36 మంది పాసయి 51శాతం పొందగా, మల్లునాయుడు పాలెం జెడ్ పి హైస్కూల్ నుండి 54 మంది విద్యార్థులు హాజరు కాగా 36 మంది ఉతీర్ణత పొంది 66. 67 శాతం సాధించగా,అరిపాక జెడ్ పి హైస్కూల్ నుండి 102 మంది విద్యార్థులకు గాను 56 మంది పాసయి 54. 36 శాతం సాధించగా, నంగినారపాడు జెడ్ పి హైస్కూల్ నుండి 88 మంది విద్యార్థులు హాజరు కాగా 42 మంది ఉతీర్ణత పొంది 47. 7 శాతం సాధించగా, తవ్వవానిపాలెం జెడ్ పి హైస్కూల్ నుండి 31మంది విద్యార్థులు హాజరు కాగా 19 మంది పాసయి 61. 2 శాతం సాధించగా,

అంబేద్కర్ విద్యాలయంలో 68 మంది విద్యార్థులు హాజరు కాగా 42 మంది పాసయి 62 శాతం పొందగా, కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయంలో 39 మంది బాలికలు హాజరు కాగా 33 మంది పాసయి 84. 6 శాతం సాధించినట్లు ఆయన తెలిపారు. మిగతా విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి హాజరయినట్లు తెలిపారు.

సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన నక్క కుసుమ 571 మార్కులు సాధించి మండలం లో ప్రధమ స్థానం పొందారన్నారు.

# టెన్త్ ఫలితాల్లో సర్వజ్ఞ పబ్లిక్ స్కూల్ విజయకేతనం

## మండలస్థాయి సెకండ్ ర్యాంక్ వర్రి పార్వతి(583)





పరవాడ (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బోర్డు అఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వారు నిర్వ హించిన 2022 సంవత్సర పదవ తరగతి పరిక్షల్లో ప్రకటించిన ఫలితాలలో పరవాడకు చెందిన సర్వజ్ఞ పబ్లిక్ స్కూల్ విద్యార్థిలు ఉత్తమైన ప్రతిభ కనబరిచారు. దీంట్లో బాగంగా పరవాడ గ్రామానికి చెందిన వర్రిపార్వతి పదోతరగతిలో 583 మార్కులు సాదించి మండలములో సెకండ్ ర్యాంక్ గా నిలిచింది. సర్వజ్ఞ పబ్లిక్ స్కూల్ అదినేత నర్సింగ్ రావు మంగళవారం విజయభాను ప్రతినిధితో మాట్లడుతూ వర్రి పార్వతి తల్లిదండ్రులు వర్రిరాజు,వర్రి చెల్లాయ్యమ్మ..వీళ్ళు కాయగూరలు వ్యాపారం చేస్తూ అమ్మాయిని చదివించుకుంటున్నారు అన్నారు. కుమార్తె పార్వతికి మండల సెకండ్ ర్యాంక్ రావటం పట్ల తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేసారు అన్నారు. ఈసందర్భంగా బెస్టు రిజల్ట్ సాధించిన విద్యార్థిని ,విద్యార్థులును సర్వజ్ఞ పబ్లిక్ స్కూల్ అధినేత నర్సింగ్ రావు అభినందించారు. ఇంతటి ఘన విజయాన్ని సాదించడంలో అది నుంచి విద్యార్దుల పట్ల అంకితభావంతో ప్రత్యేక శ్రద్ద కనబరిచిన అద్యాపక బృందాన్ని కూడా అభినందనలు తెలియపరిచారు. విద్యార్దులును ఉద్దేశించి మాట్లడుతూ చక్కని ప్లానింగ్ లోకెరీర్ ను చక్కగా డిజైన్ చేసుకోవాలానీ అందరికీ సూచించారు.583 మార్కులుతో మండల స్దాయి సెకెండ్ ర్యాంక్ సాధించిన వర్రి పార్వతి మరింత ఉన్నత చదువులు అవరోదించి తల్లిదండ్రులు మరియు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని అకాక్షించారు.

# 87వవార్డు లో 3వరోజు గడప-గడప కు మన ప్రభుత్వము



గాజువాక (విజయభాను న్యూస్): గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో జీవీఎంసీ 87వవార్డు గణేష్ నగర్ సచివాలయం (నెంబర్ 1086379)పరిధి కణితి కాలనీలో ముస్లిం వీధి లో ఈ సేవ ఏరియా ప్రతి ఇంటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసు కుంటూ ఆ సమస్యలు వెంటనే ఆక్కడ ఉన్న సంబంధించిన అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే ప్రజల సమస్యలు పరిష్కారం చేశారు. ఈ కార్యక్రమంలో87వ వార్డు వైకాపా ఇంచార్జ్ కోమటి శ్రీనివాస రావు ప్రగడ వేణుబాబు,ముద్దపు దామోదర్ దుగ్గపు దానప్పలు ఎన్నేటి రమణ, చిత్రాడ. వెంకటరమణ, ప్రగడ శ్రీనుబొడ్డ గోవింద్, బొండా గోవిందరాజులు కోమటి రమాదేవి, వడ్లపూడి ఈశ్వరావు, కోనేటి పారిపల్లి, శీరం పాపారావు, జెర్రిపోతుల ఈశ్వరావు,పూడి. ఆనంద్,గుడ్ల శివారెడ్డి,కణితి. అప్పలరాజు, వంద్రాసి సన్యాసిరావు,దాసరి రమణ, శీరపు కనకరాజు, దేవర తాతారావు, పావడ శ్రీనివాస రావు, జొన్నకూటి విజయకుమార్, వంద్రాసి వెంకటరావు,కాంద్రేగులకర్ణం లక్ష్మి,గెద్దాడ పద్మ, వేముల వెంకన్న, చొప్ప శ్రీను, చట్టి రాము, వడ్లపూడి రాజు, కణితి నగేష్,సుందరమూర్తి,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, జీవిఎంసి వాటర్, సానిటేషన్ సిబ్బంది,విద్యుత్, ద్వాక్రా ఆర్.పి లు, ఎ.యన్.యంలు, వార్డు ప్రజలు, పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికై వినతి పత్రం

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 2వ వార్డు కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాడు చిన్నికుమారిలక్ష్మి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ని కలిసి వార్డులోని అత్యవసర సమస్యల పరిష్కారానికై వినతి పత్రం అందజేశారు. జీవీఎంసీ 2వ వార్డు తగరపువలస సత్య నారాయణ మెట్ట ప్రాంతంలో కురిసిన వర్షాలకు కొండ క్రింది భాగం కుంగి పడిపోయినది. గతంలో ఒకరు పై నుండి క్రింద పడి చనిపోయారు. కొండ పై నివసిస్తున్న వారు ఇల్లు కూలిపోతాయేమోనని ఆందోళన చెందుతున్నారు.

అక్కడ రక్షణ గోడ నిర్మాణనకు సి ఎం అసురేన లో మంజూరు చేయడం,18,00,000 టెండర్లు కూడా పిలవడం జరిగిందనీ వర్క్ చేయడానికి కాంట్రాక్టర్ ముందుకు వచ్చినా మన ఇంజనీర్ అధికారులు స్టీల్ డి జైన్ ఇవ్వడానికి ముందుకు రాని కారణంగా పని నిలుపుదల చేసారు వర్షాకాలం కారణంగా కొండ పై నివసిస్తున్న ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కావున తమరు తగు చర్యలు తీసుకొని రక్షణ గోడ నిర్మాణానికి సహకరించాలని అలాగే 2వ వార్డు ఆదర్శ నగర్ లో మురుగు నీరు ప్రవహించుటకు ఔట్లెట్ లేక ప్రైవేట్ సైట్ మధ్యలో నుండి మురుగు నీరు ప్రవహించుచున్నది. కాలువ నిర్మాణానికి సదరు ప్రైవేట్ స్థల యజమానికి టి డి అర్ ఇచ్చినచో కావలసిన స్థలం ఇవ్వడానికి అంగీకరించి నను మన అధికారులు స్పందించడం లేదు.

ఈ సమస్య వలన ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. తమరు దీనిని అత్యవసర సమస్యగా గుర్తించి వెంటనే పరిష్క రించాలన్నారు.

# జవహర్ నవోదయా స్కూల్ ఆవరణలో పరిసరాల పరిశుభ్రత - మొక్కలు నాటే కార్యక్రమం

**జవహర్ నవోదయా స్కూల్ నందు 'పర్యావరణ దినోత్సవం' మరియు 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్'**





యానాం (విజయభాను న్యూస్) : మంగళవారం యానాం పట్టణంలో గల జవహర్ నవోదయా స్కూల్ నందు "పర్యావరణ దినోత్సవం" మరియు "ఆజాదీకా అమృత్ మహోత్సవ్" ను పురస్కరించుకొని పుదుచ్చేరి జి.ఎస్.టి & సెంట్రల్ ఎక్సైజ్ కమిషనరేటు వారు "పరిసరాల పరిశుభ్రత మరియు మొక్కల నాటు" కార్యక్రమం ఏర్పాటు చేసి పలు రకాల మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో....

యానాం రీజనల్ ఎడ్మిని స్ట్రేటర్ అమన్ శర్మ, యానాం ఎస్.పి బాల చంద్రన్, సెంట్రల్ జి.ఎస్.టి సూపరింటెండెంట్ వి.రంగారావు, నవోదయా స్కూల్ ప్రిన్సిపాల్ ప్రకాశరావు, సెంట్రల్ జి.ఎస్.టి ఇనస్పెక్టర్ శివ కిషోర్, ముఖ్య జి.ఎస్.టి పన్నుదారులు, స్కూలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎన్ఎఫ్ కంపెనీలో ఘనంగా పర్యావరణ దినోత్సవ వేడుకులు



పరవాడ (విజయభాను న్యూస్) : ఎస్ఎన్ఎస్ కంపెనీలో పర్యావరణ దినోత్సవంవేడుకులు సోమవారం ఘనంగా నిర్వహించారు.

ఉద్యోగులందరికీ గన్నీ బ్యాగులు పంపిణీ చేసారు. చైర్మన్ కుమారేశన్ ఉద్యోగులందరూనీ పర్యవరణని కాపాడే విధంగా వుండాలని తేలిపారు.భవిష్యత్ తరాలు కోసము చెట్లు నాటడం ఏంతో ముఖ్యమనీ ఈసందర్భంగా అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ ఏఫ్ ఉద్యోగులు తథితర్లు పాల్గోన్నారు.

# పదవతరగతి ఫలితాలు ప్రభుత్వ అసమర్ధతే కారణం

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది పదవతరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం తగ్గిందని దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం గంటా నూకరాజు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో గాని, సమైక్యాంధ్ర ప్రదేశ్ లో గాని ఇంతటి తక్కువ ఉత్తీర్ణత శాతం ఎప్పుడూ లేదని అన్నారు. కోవిడ్ కారణంగా క్లాసులు సరీగా జరగకపోవడం ఒక కారణం అయితే, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి ఎక్కువగా కనిపిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఉండే ప్రతీ పాఠశాలలో కూడా సబ్జెక్ట్ ఉపాధ్యాయుల కొరత ఉందని, దీనిని పూడ్చడంలో జగన్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. ఈ మూడేళ్ల కాలంలో ఒక్క డీఎస్సీ కూడా తీయ లేదని, దీనికారణంగా ప్రతీ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత స్పష్టంగా కనిపిస్తుందని గంటా నూకరాజు అన్నారు. అంతే కాకుండా వైసిపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రధానోపాధ్యాయులకు పాఠశాల పనితీరుపై పర్యవేక్షణ లోపించిందని అన్నారు. మరుగుదొడ్లు శుభ్రత, మరుగుదొడ్లకు ఫోటోలు తీయడం, మధ్యాహ్నం భోజనం ఫోటోలు తీయడం, హాజరు ఫోటోలు తీయడం వీటితోనే సరిపోయిందని గంటా నూకరాజు అన్నారు. పాఠశాలలో జరిగే నాడు నేడు కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందే తప్ప భావి భారత విద్యార్థుల భవిష్యత్ కోసం కొంచెం కూడా శ్రద్ధ పెట్టలేదని, దాని కారణమే నేడు పదవతరగతి పరీక్షల్లో ఘోరంగా ఉత్తీర్ణత శాతం తగ్గడానికి కారణమని గంటా నూకరాజు అన్నారు. తల్లిదండ్రులు కూడా సంయమనం పాటించి పదవతరగతిలో పాస్ కానీ విద్యార్థులను దండించకుండా వారిని అక్కున చేర్చుకొని సప్లమెంటరీకి ప్రోత్సాహించాలని తల్లిదండ్రులకు గంటా నూకరాజు విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి కి విధేయులుగా ఉండాలి

## - ప్రిన్సిపల్ కార్యదర్శి రావత్



విజయవాడ (విజయభాను న్యూస్) : ప్రజా రవాణాశాఖ, ఉద్యోగులు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి విధేయులుగా ఉండాలి అని ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ చెప్పారు. ప్రజా రవాణా శాఖ ఉద్యోగుల పీఆర్సీ, ఫిక్సకేషన్ సంబంధించిన జి.ఓ లు విడుదల కావడం పై వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు అధ్యర్యంలో...

రాష్ట్ర నాయకులు ఎ.పి సచివాలయంలో ఎస్.ఎస్.రావత్ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఎస్.రావత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా రవాణా శాఖ, ఉద్యోగులకు ఎంత మేలు జరిగితే అంత చేయమని సూచించారని తెలిపారు. చిన్న, చిన్న ఇబ్బందులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి సూచిన మేరకు ఉద్యోగులకు నష్టం లేకుండా జి.ఓ లు త్వరితగతిన విడుదల చేయడం జరిగిందని చెప్పారు. రానున్నది ప్రజా రవాణా శాఖ ఉద్యోగులకు సువర్ణయుగం అని రావత్ పేర్కొన్నారు. వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసరావు మాట్లడుతూ మా గౌరవ ముఖ్యమంత్రికి మీ ద్వార వారు మాపైన చూపిన ప్రేమకు ఎప్పటికీ వారికి రుణపడి ఉంటామని చెప్పినారు.

వారిని కలసిన వారు జి.వి.రావు రాష్ట్రఉపాధ్యక్షుడు జి.సుబ్బారావు ఉమ్మడి క్రిష్ణా రీజియన్, సెక్రెటరీ బి.పేతూరు, పి.వి.రావు తదితరులు.

# పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం ఆనందం : రవీంద్ర భారతి స్కూల్ సిబ్బంది




విశాఖపట్నం : పదవతరగతి పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల విశాఖ పట్నం, ద్వారకానగర్ బ్రాంచ్ రవీంద్రభారతి స్కూల్ ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. స్కూల్ చైర్మన్ సుబ్రహ్మణ్యం, ఎండీ. రేవంత్‌ల సారధ్యంలో జీ,ఎం .వసంత, జోనల్ ఇంఛార్జి వెంకటేష్, డీ.జీ.ఎమ్. రమ్య, అకాడమిక్ కో-ఆర్డినేటర్ సుధాలత, సీఈబీ. ఎస్.ఈ కో-ఆర్డినేటర్ మంగ లక్ష్మిల పర్యవేక్షణలో తమ అధ్యాపకులు క్రమశిక్షణతో విద్యార్థులకు ఇచ్చిన శిక్షణతో మెరుగైన ఫలితాలు సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోసుల సుమిత్ర చెప్పారు.

# కాశీపట్నం గ్రామ ప్రజల ఆదరణ ఆరాధ్య దైవం

## విశాఖపట్నం నుంచి అరకులోయ వెళ్లే ప్రయాణికులకు రక్షణ దేవత శ్రీ శ్రీ శ్రీ కొత్తమ్మ తల్లి పండగ విశిష్టత

అనంతగిరి (విజయభాను న్యూస్) :

**అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం లోని కాశీపట్నం గ్రామ ప్రజల ఆదరణ ఆరాధ్య దైవం.**

విశాఖపట్నం నుంచి అరకులోయ వెళ్లే ప్రయాణి కులకు రక్షణ దేవతగా శ్రీ శ్రీ కొత్తమ్మ తల్లి పండగ విశిష్టతను అందరూ తెలుసుకోవాల్సిందే ఎందుకని అంటారా, అన్ని గ్రామాల్లో అమ్మ వారు అనుకుంటే పొరపాటే ఎందుకంటే శ్రీ శ్రీ శ్రీ కొత్తమ్మ తల్లి కాశీ పట్నం గ్రామానికి చెందిన మునసిబు కుటుం బానికి చెందిన ఆడపిల్ల తన గ్రామాన్ని కంటికి రెప్పలా ఎల్లప్పుడూ కాపాడుతుంటుంది తన తండ్రికి కళ్ళల్లో కనిపించి మాట ఇచ్చింది గతంలో గ్రామాల్లో అమ్మవారు ముందుగా ఏమి జరుగుతుందో అదే విషయాన్ని ముందుగా చెప్పేవారు ఆ ఏడాది అంతా అలాగే జరిగేది ఎలా జరుగుతుందో ముందే చెప్పడంతో గ్రామస్తులు రైతులు అందుకు సిద్ధంగా ఉండేవారు పండగ చేసుకునేందుకు గ్రామాల్లో పెద్దలతో సమావేశాలు నిర్వహించి సమయాల్లో అమ్మవారిని ఏ రూపంలో వస్తానో ముందుగానే చెప్పేవారు ఇద్దరూ అక్క చెల్లెల్ల తో కలిసి పండుగను పెద్దలు నిర్వహించేవారు ముందుగా ఒక శనివారం పండగకు నిర్వహిస్తామని గ్రామాల్లో డబ్బులతో చాటింపు వేసేవారు అనంతరం మొదటి మంగళవారం పండగను నిర్వహించేవారు అదే వారంలో వచ్చే గురువారం రోజున బంగారమ్మ తల్లి దేవత పండుగ నిర్వహించే వారు కోళ్లు మేకలు అమ్మవారికి నివేదన సమర్పించేవారు,ఘటాలను మహిళలు భక్తిశ్రద్ధలతో కాళ్లు కడిగి పసుపు కుంకం పెట్టి పూజలు నిర్వహిస్తారు అమ్మవారికి మహా నైవేద్యం సమర్పిస్తారు అనంతరం రాత్రి సమయాల్లో వాలకాలు గ్రామస్తులు వేస్తారు ఇలా 9రోజులు నిర్వహిస్తారు. అమ్మవారి అనుపు కార్యక్రమం గ్రామంలో తొమ్మిది రోజుల పాటు ఘట్టాలను ఇంటింటికి ఊరేగింపు జరుగుతుంది గ్రామస్తులు అలాగే అనేక సంస్కృత కార్యక్రమాల మధ్యలో ఉత్సాహంగా ఘనంగా నిర్వహిస్తారు అలాగే అమ్మవారికి ఇష్టమైన భూ బాగోతం కార్యక్రమం మూడు రోజులు వరకు అమ్మవారిని పొగుడుతూ అనుపు వరకు కొనసాగుతుంది అనంతరం ఇంటివద్ద అమ్మవారు భవాని పిస్తారు రానున్న రోజుల్లో ఏం జరుగుతుందో అనేది అదే విధంగా గ్రామాల్లో పరిస్థితులు ఉండటం విశేషం గుడి వద్దకు అందరు వెళ్లి మొక్కులను ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు వంటకాలను సైతం తీసుకుని వెళ్లి మొక్కులు చెల్లిస్తారు అనంతరం ముందు అమ్మవారు ఆ గ్రామాల్లోని ప్రజలకు ఎటువంటి చెడు జరగకుండా ఉండేలా గా కంటికి రెప్పలా కాపాడుతుంది అంటారు.

**పండగ ఎలా నిర్వహిస్తారు అంటే...**

ముందుగా గ్రామాల్లో డబ్బులతో చాటింపు వేసి అదే వారం మంగళవారం దారప్పతల్లికి మొక్కులు చెల్లిస్తారు గురువారం బంగారము తల్లికి గ్రామస్తులు అంతా మొక్కులు చెల్లిస్తారు అదే వారంలో వచ్చే శనివారం రోజున శ్రీ శ్రీ శ్రీ కొత్తమ్మ తల్లి గ్రామానికి తీసుకుని వస్తారు. (అదే దేవరను తీసుకుని రావటం) ముందుగా ఏ పొలం లో ఉండే పుట్టలో నుంచి అమ్మవారిని తీసుకొని సూచీ గా స్థానాలు చేసి పసుపు కలిపిన నీటిని పుట్టలో వేస్తారు సమయంలో ఒక కొండ వద్ద పెద్ద పెద్ద మెరుపులు వస్తాయి అంటే అమ్మవారు వస్తున్న ట్టుగా ముందుగా వస్తాయన్న మాట పూజారులు వెంటనే పుట్టలో నుంచి వచ్చే మినుగులు పురుగులు రూపంలో అందరికీ దర్శనమిస్తూ బయటకు వస్తుంది వెంటనే పూజారి పట్టుకుని ఒక చెక్క కుంకుమ భరణిలో గ్రామాల్లో కి తీసుకొని వస్తారు అదే సమయంలో దుష్టులకు అమ్మవారిని నిల్వ ఉంచకుండా ఉండేందుకు గ్రామ స్తులు కర్రలతో పెద్దగా శబ్దం చేసుకుని గ్రామానికి తీసుకొని వచ్చి అమ్మవారికి కేటాయించిన కమల తో తయారు చేసిన ఇంటిలో ఉంచుతారు అదే ఇంటిలో తల్లి ఘట్టాలు 9 వరకు ఉంటాయి వాటిని మహిళలు చిన్న పిల్లలు పెద్దవారు అంతా కలిసి తొమ్మిది రోజుల పాటు ఘట్టాలను గ్రామాల్లో గల వీధుల్లో తిప్పుతారు అదే సమయంలో ప్రతి ఇంటి ముందు వచ్చిన మహిళలు భక్తి శ్రద్ధలతో కాళ్ళు కడిగి పసుపు కుంకుమ పెట్టి పూజలు నిర్వహిస్తారు అమ్మవారికి మహా నైవేద్యం సమర్పిస్తారు.



**రాళ్ల చల్లదనం చేయడం :** అమ్మవారి పండగ చాటింపు చేసి దగ్గర నుంచి ఒక దేవత పండగ సమయాల్లో ముందుగా రెండు పూటలా రాళ్ల చల్లదనం పేరిట గ్రామాల్లో ఉన్న నాలుగు మూలల్లో ఉన్న రాళ్ల వద్దకు వెళ్లి పసుపు నీళ్లు వేప కొమ్మలను చిన్నారులతో వేయిస్తారు అందుకే డప్పుల వాయిదాలతో కలిసి వెళ్లి ఈ కార్యక్రమంలో భక్తితో చేస్తారు అమ్మవారికి చిన్న చిన్న పిల్లలు అంటే ఇష్టం ఉండడంతో వారి చేత రాళ్లకు చల్లదనం చేస్తారు

**శ్రీ శ్రీ శ్రీ కొత్తమ్మ తల్లి కుటుంబ నేపథ్యం**

పూర్వం 150 సంవత్సరాల కిందట రాజుల ముటా దారులు వ్యవస్థలు ఉన్న సమయంలో కాశీపట్నం మునసీబు ఉండే వారు దేవ భక్తుల బంగారు నాయుడు దంపతులకు కుటుంబంలో తన భార్య పైకి కొత్తమ్మ తల్లి అవాహనం అయ్యేది ఎటువంటి అవాంతరాలు వస్తున్నాయని ముందుగా అందరిని హెచ్చరించే వారు ఇలా తన ఇంటి ఆడపిల్ల గా భావించి ఆమెకు ధూప దీప నైవేద్యాలతో నిత్యం పూజలు నిర్వహించేవారు ఈ పండగను అప్పటినుంచి మునసీబు తన ఇంటి పండుగగా నిర్వహించేవారు అలాగే గ్రామాల్లో ఉండే ప్రతి ఒక్కరు మొక్కులు తీర్చుకునేవారు గ్రామాల్లో ఉండే పెద్దలు చెబుతున్నారు

గ్రామాల్లో డబ్బులతో చాటింపు వేసి వారు అనంతరం చాటింపు వేసి మొదటి మంగళవారం దారప్పతల్లి పండగను నిర్వహిస్తారు అదే వారంలో వచ్చే గురువారం రోజులన బంగారమ్మ తల్లి దేవత పండగను నిర్వహించి కోళ్లను మేకలను బలి ఇస్తారు అదే వారంలో వచ్చే శనివారం రోజున అమ్మవారిని గ్రామాల్లోకి తీసుకొని వస్తారు దానిని దేవర తీసుకుని రావడం అంటారు ఇది జరిగిన అనంతరం 9 రోజుల పాటు గ్రామాల్లో ఘటాలు తిరుగుతాయని ప్రతిరోజు గ్రామాల్లో వాలకాలు గ్రామస్తులు వేస్తుంటారు అనంతరం వచ్చే శనివారం తోడేళ్ళ ఉత్సవం రోజున గ్రామస్తులు రెండు వర్గాలుగా విడిపోయి ఒక మొక్కలు పట్టుకొని లాగుతారు మొక్క ఎటువైపు పడుతుందో అటువైపు పంటలు బాగా పండుతాయని నమ్మకం ఆదివారం కార్యక్రమం ఉంటుంది గ్రామస్తులు అంత భక్తి శ్రద్ధలతో వెళ్లి అమ్మకు మొక్కులు చెల్లించుకుంటారు.

## గణేష్‌కు జడ్పిటిసి పియస్ రాజు అభినందనలు



పరవాడ (విజయభాను న్యూస్) : రాష్ట్రవ్యాప్తంగా సోమవారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాలలో భాగంగా పరవాడ మండలం ఈ. బోనంగి గ్రామానికి చెందిన బొద్దపు గణేష్ కు 577 మార్కులతో పరవాడ మండలం జిల్లా పరిషత్ స్కూల్లో ప్రథమ స్థానంలో నిలిచిన గణేష్ ను పరవాడ మండలం జడ్పిటిసి సభ్యులు పైల సన్యాసిరాజు పుష్పగుచ్ఛా అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేసారు. అనంతరము జడ్పిటిసి పియస్ రాజు మాట్లడుతూ గణేష్ మరింత ఉన్నత చదువులు అవరోదించి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు,గొర్లివానిపాలెం ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి వెంకునాయుడు,బుగిడి గోవింద్,మంత్రి నాయుడు, బుగిడి రమణ, చందక కృష్ణ,పడాల పైడిరాజు,ఎం. డి రాజు, రామకుమార్ మరియు విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీలో బాలాకా సాధికారత ముగింపు వేడుకులు



పరవాడ (విజయభాను న్యూస్) : 28 రోజుల బాలికా సాధికారత మిషన్ సింహాద్రిలో మంగళవారం ముగిసాయి. నాలుగు వారాల పాటు సాగిన బాలికా సాధికారత మిషన్ (జిఇఏమ్)-2022 మంగళవారం ఎన్టీపిసి-సింహాద్రిలో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జి సి చౌక్-గ్రూప్ జనరల్ మేనేజర్ సింహాద్రి ముగింపు వేడుకల ప్రసంగంలో మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద బాలికల జీవితాల అభ్యున్నతి కోసం ఎన్టిపిసి బాలికా సాధికారత మిషన్‌ను ప్రారంభించిందన్నారు.

ఈ ప్రత్యేకమైన వ్యూహాత్మక సిఎస్ అర్ చొరవ ద్వారా మరియు ఆడపిల్లల కారణానికి మద్దతు ఇవ్వడానికి, ఎన్టీపిసి ప్రతి అమ్మా యికి అవసరమైన విద్య, ఆరోగ్యం మరియు ఆత్మరక్షణ కార్యక్రమాల గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది అన్నారు. సింహాద్రిలో 120 మంది బాలికలు నాలుగు వారాల రెసిడెన్షియల్ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఎన్టిపిసి సింహాద్రి ప్లాంట్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుండి 10-12 సంవత్సరాల వయస్సు గల పిల్లలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. . ఈ కార్యక్రమం విద్యార్థుల జీవిత నైపుణ్యాలను పెంపొందిం చడానికి ప్రత్యేకంగా రూపొందించిన పాఠ్యాం శాలను కలిగి ఉంది అన్నారు.జిఇఏమ్ విద్యార్థులు ఎన్టీపిసి యొక్క మా భావి అంబాసిడర్‌లుఈ జిఇఏమ్ -2022 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చినందుకు హెచ్ అర్ సియస్ అర్ ని జిజిఎమ్ అభినందించింది మరియు ఎన్టీపిసిపై విశ్వాసం ఉంచిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియపరిచారు.ఈ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ అవకాశం కల్పించినందుకు ఎన్టీపిసికి కృతజ్ఞతలు తెలిపారు. జిఇఏమ్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇది ఉపయోగపడుతుందని వారు అభిప్రాయ పడ్డారు.ఈ సందర్భంగా జిజిఎమ్ -సిపిజి యస్ గోవిందరాజన్, జిఎమ్ ఒ అండ్ ఎమ్ అర్ కెజహామరియు ఇతర జిఎమ్ లు, హెచ్ ఒడిలు, యూనియన్ మరియు అసోసియేషన్, డిఎల్ సి సభ్యులుతథితర్లు పాల్గొన్నారు.




## బెంచ్ ప్రెస్ క్రీడల పోటీలలో "రేఖ ధర్మతేజ"కు బంగారు పథకం



గాజువాక (విజయభాను న్యూస్ ): రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో బెంచ్ ప్రెస్ లో బంగారు పథకాన్ని రేఖా ధర్మతేజ యాదవ్ కైవసం చేసుకున్నాడు. గాజువాక ప్రాంతానికి చెందిన రేఖ ధర్మతేజకు ఈ అవార్డు రావడం పట్ల తోటి స్నేహితులు ,క్రీడాకారులు , అభిమానులు కుటుంబ సభ్యులు ఆయనకు అభినందనలు తెలిపారు . ఈనెల 5వ తేదీన విశాఖ జిల్లా గోపాలపట్నం లో రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో జూనియర్స్ విభాగములో రేఖ ధర్మతేజు యుదవ్ బెంచ్ ప్రెస్ బంగారు పతకము, డెడ్ లిఫ్ట్ లో రజిత పతకము సాధించారు. సెప్టెంబర్ 2022 లో ఢిల్లీలో జరగబోయో జాతీయ పోటీలకు రేఖా ధర్మతేజ ఎంపికయ్యారు.

ఈ ఎన్నికపట్ల క్రీడాకారులు హర్షం వ్యక్తం చేసారు వీరికి ఎన్ . శ్రీనువాసు అన్ని విధములుగా సహాయ సహకాలు అందించారు. అంతేకాకుండా గాజువాక 67 వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనువాస్ కోచ్ భాస్కరరావు ప్రత్యేకంగా అభినంధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చి అంతర్జాతీయంగా పేరు తేవాలని ఆకాంక్షించారు.

## ఎంపీ నవనీత్ రాణా అరెస్టుపై ఉన్నతాధికారులకు సమన్లు

ముంబయి: మహారాష్ట్ర సీఎం ఇంటి ముందు హనుమాన్ చాలీసా పఠనం వ్యవహారంలో అమరావతి ఎంపీ నవనీత్ రాణాను అరెస్టు చేయడంపై ఉన్నతాధికారులకు షాక్ తగిలింది! మహారాష్ట్ర సీఎస్ మనుకుమార్ శ్రీవాస్తవ, డీజీపీ రజనీశ్ సేథ్, ముంబయి పోలీస్ కమిషనర్ సంజయ్ పాండే, బైకుల్లా జిల్లా జైలు సూపరింటెండెంట్ యశ్వంత్ భానుదాస్‌లకు పార్లమెంటరీ హక్కుల సంఘం సమన్లు జారీ చేసింది. జూన్ 15న కమిటీ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది.

## మంత్రి జైన్ ఇళ్లపై ఈడీ దాడులు.. ? 2.85కోట్లు, 133 గోల్డ్ కాయిన్స్ స్వాధీనం




దిల్లీ: మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన దిల్లీ మంత్రి సత్యేందర్ జైన్, మరికొందరి ఇళ్లలో జరిపిన సోదాల్లో భారీగా డబ్బుతో పాటు బంగారు నాణేలు స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ అధికారులు వెల్లడించారు. మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా అందిన సమాచారం ఆధారంగా దిల్లీలోని నిన్న ఏడు చోట్ల సోదాలు చేసినట్టు తెలిపారు. ఈ దాడుల్లో రామ్ ప్రకాశ్ జ్యువెలర్స్ లిమిటెడ్ పరిసరాల్లో రూ.2.23 కోట్లు సీజ్ చేసినట్టు దర్యాప్తు సంస్థ అధికారులు మంగళవారం వెల్లడించారు. సత్యేందర్ జైన్, ఆయన బంధువుల ఇళ్లలో జరిపిన సోదాల్లో మొత్తంగా రూ.2.85 కోట్ల నగదుతో పాటు 133 బంగారు నాణేలు (1.8కిలోల బంగారం), కీలక దస్త్రాలు స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. వైభవ్ జైన్, అంకుశ్ జైన్, నవీన్ జైన్ రామ్ ప్రకాశ్ జ్యువెల్లరీ లిమిటెడ్ డైరెక్టర్లుగా ఉన్నారని.. వీరంతా సత్యేందర్ జైన్ మనీలాండరింగ్‌కు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించారని పేర్కొన్నారు.

**దేవుడు మాతోనే ఉన్నాడు.. కేజ్రీవాల్**

నిన్న సత్యేందర్ జైన్ ఇళ్లలో ఈడీ జరిపిన సోదాలపై దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ తమను టార్గెట్ చేసుకున్నారని మండిపడ్డారు. అన్నీ అవాస్తవాలేనన్నారు. అన్ని దర్యాప్తు సంస్థల బలం కేంద్ర ప్రభుత్వం వద్ద ఉంటే.. దేవుడు తమతో ఉన్నాడంటూ ట్వీట్ చేశారు. కోల్‌కతాకు చెందిన ఓ కంపెనీకి సంబంధించి మనీలాండరింగ్ లావాదేవీల కేసులో మే 30వ తేదీన సత్యేంద్ర జైన్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. 2015-16 సమయంలో హవాలా నెట్‌వర్క్ ద్వారా ఆయన కంపెనీలకు.. షెల్ కంపెనీల నుంచి సుమారు రూ.4.81 కోట్ల వరకు ముట్టినట్లు ఈడీ తన దర్యాప్తులో వెల్లడించింది.

## ప్రియాంకాస్ విద్యోదయా హైస్కూల్ ప్రిన్సిపాల్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆనందం వ్యక్తం



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : పదవతరగతి పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల విశాఖపట్నం ప్రియాంకాస్ విద్యోదయా హైస్కూల్ ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ డీ.భగీరథ్ కుమార్ పర్యవేక్షణలో తమ అధ్యా పకులు క్రమశిక్షణతో విద్యార్థులకు ఇచ్చిన శిక్షణతో మెరుగైన ఫలితాలు సాధించినట్లు స్కూల్ మేనేజర్ దేవి చెప్పారు. కరోనా మహ మ్మారితో రెండేళ్లుగా నిరాశతో ఉన్న తల్లి తండ్రులు ఈ నాటి ఫలితాలతో సంతోషం వ్యక్తం చేశారన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇచ్చి ఉత్తమ ఫలితాలు సాధించిన అధ్యాపకులను ప్రిన్సిపల్ అభినం దించారు. పరీక్షల్లో ఉతీర్ణులైన విద్యార్థినీ,వి ద్యార్థులను ప్రిన్సిపాల్ భగీరథ్ కుమార్ అభినందించారు.

# కొత్త ప్రాజెక్టులు








మూడు సంవత్సరాల క్రితం అంటే కరోనాకు ముందు ప్రారంభమైన భారీ సినిమాలన్నీ 2022 వేసవితో తెర మీదికి వచ్చేశాయి. కరోనా వల్ల షూటింగు, లాక్‌డౌన్ ఆంక్షలతో విడుదల వాయిదా పడుతూ వచ్చి, ఎట్టకేలకు అన్నీ పూర్తయ్యాయి. ఇక ఇప్పుడు రాబోయేవన్నీ తాజా చిత్రాలే. ఇప్పటివరకు వచ్చిన వాటిలో కొన్ని చిత్రాలు సక్సెస్ సాధించగా, కొన్ని చిత్రాలు ప్రేక్షకులను మెప్పించలేకపోయాయి.మూడేళ్లుగా ఒక్కో సినిమాతోనే కాలం గడుపుతూ వచ్చిన హీరోలు ఇప్పుడు వెంటవెంటనే ప్రాజెక్టులు ప్రకటిస్తున్నారు. ఒక్కొక్క హీరో మూడు నాలుగు ప్రాజెక్టులతో రెడీగా ఉన్నారు. ఒక సినిమా ప్రారంభం చేయకముందే, దాని తర్వాత ఏం సినిమా చేయబోయేదీ ప్రకటిస్తున్నారు. అయితే సినిమాలను ప్రకటించినంత వేగంగా షూటింగులు జరుగుతాయో లేదో చెప్పలేని పరిస్థితి.చిరంజీవి ఒకేసారి మూడు ప్రాజెక్టుల్లో పనిచేస్తున్నారు. దీర్ఘ కాలంగా ఎదురు చూసిన 'ఆచార్య' అభిమానులను నిరాశ పరిచింది. మోహన్‌రాజా దర్శకత్వంలో వస్తున్న 'గాడ్ ఫాదర్' విడుదలకు రెడీ అవుతోంది. ఇంకా మెహర్ రమేశ్ దర్శకత్వంలో 'బోళా శంకర్', బాబీ దర్శకత్వంలో 'వాల్తేరు వీరయ్య'తో షూటింగ్ దశలో ఉన్నాయి. వీటితోపాటు వెంకీ కుడుముల దర్శకత్వంలో ఓ సినిమా సిద్ధమౌతోంది. కరోనా తర్వాత 'అఖండ' విజయం సాధించిన బాలకృష్ణ 107వ చిత్రం, గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపు దిద్దుకుంటోంది. ఇటు రాజకీయాలతో పాటు సినిమాల్లోనూ బిజీగా ఉన్నాడు పవన్ కళ్యాణ్. ప్రస్తుతం ఆయన క్రిష్ దర్శకత్వంలో హరిహర వీరమల్లు, హరీష్ శంకర్ దర్శకత్వంలో భవదీయ భగత్ సింగ్ షూటింగ్ జరుగుతున్నాయి. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో మరో చిత్రమూ ఉంది. యువ అగ్రహీరోలు ఇదే పరంపర కొనసాగిస్తున్నారు. ఇప్పటికే రామ్ చరణ్ తన 15, 16వ చిత్రాలు ప్రకటించారు. రామ్‌చరణ్‌కు 15వ చిత్రంగా, దిల్‌రాజుకు 50వ చిత్రంగా, శంకర్ దర్శకత్వంలో వస్తున్న తొలి తెలుగు సినిమాగా ఆర్‌సి15ను ప్రతిష్టా త్మకంగా రూపొందించ బోతున్నారు. దీని తర్వాత గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఆర్‌సి16, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఆర్‌సి17 కూడా ఉండబోతున్నాయి.'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత జూనియర్ ఎన్టీఆర్ కొరటాల శివ దర్శకత్వంలో తన 30వ ప్రాజెక్టు చేస్తున్నారు. ఇది త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. 31వ ప్రాజెక్టు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో చేయబోతున్నట్లు ఇప్పటికే ఫస్ట్‌లుక్ కూడా వచ్చేసింది. మహేష్‌బాబు 'బిజినెస్ మ్యాన్' ఆడియో ఫంక్షన్‌లో రాజమౌళి ఇచ్చిన మాట ఇప్పుడు నెరవేర్చు కోబోతున్నారు. ఇన్నేళ్లకు మహేష్‌బాబుకు తగిన కథను రెడీ చేసుకున్నారు. ఇది మహేష్‌బాబుకు మొదటి పాన్ ఇండియా సినిమా కావడం విశేషం. త్రివిక్రమ్‌తో తన 28వ ప్రాజెక్టు ఉంటుందనీ మహేష్‌బాబు తేల్చారు.'బాహుబలి' తర్వాత పాన్ ఇండియాకే పరిమితమైన ప్రభాస్ ఓంరౌత్ దర్శకత్వంలో 'ఆదిపురుష్', ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో 'సలార్'లో నటిస్తున్నారు. ఇవి విడుదలకూ సిద్ధమౌతున్నాయి. ఇవికాక నాగ్ అశ్విన్ డైరెక్షన్‌లో ప్రాజెక్ట్ కె, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ చిత్రాలున్నాయి. మారుతి కాంబినేషన్‌లో రాజా డీలక్స్ ఉన్నాయి.అల్లు అర్జున్ మొదటి పాన్ ఇండియా చిత్రం 'పుష్ప 1' తర్వాత వెంటనే 'పుష్ప 2' ప్రారంభిస్తామని, అక్టోబర్‌లో విడుదల కూడా ఉంటుందని అప్పుడే ప్రకటించారు. అయితే ఇప్పటికీ షూటింగ్ ప్రారంభం కాలేదు. అయినా దీని తర్వాత కొరటాల శివ దర్శకత్వంలో 21వ చిత్రం, వేణు శ్రీరామ్ డైరెక్షన్‌లో మరో చిత్రం ఉండబోతున్నాయి. అగ్రహీరోలంతా తమ సినిమాలను పట్టాలెక్కించ డానికి సిద్ధంగా ఉన్నారు. వీటిలో ఎక్కువ శాతం పాన్ ఇండియా చిత్రాలుగానే రాబో తున్నాయి. మరి ఇవన్నీ అనుకున్న సమయానికి పూర్తవుతాయో, ఒక్కో సినిమా కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి వస్తుందో చూడాలి. ఇవే కాకుండా ఇంకా ఎంతో మంది వర్ధమాన హీరోల సినిమాలు ఎన్నో ఉంటాయి. సినిమా టికెట్ల ధరలే కాకుండా, నిత్యావసర వస్తువులు, మార్కెట్‌లో లభించే ప్రతి వస్తువు ధరలు ఆకాశాన్నంటున్నాయి. కనీసం వెయ్యి రూపాయాలైనా ఖర్చు చేయకుండా ఒక ఫ్యామిలీ థియేటర్‌కు వెళ్లి సినిమా చూడడం సాధ్యపడదు. ఈ పరిస్థితుల్లో రాబోయే కాలంలో అనేక ప్రాజెక్టులతో అలరించడానికి సిద్ధమౌతున్న సినీ పరిశ్రమను ప్రేక్షకులు ఏస్థాయి విజయాన్ని అందిస్తారో చూడాలి.


## విలన్ పాత్రలో హీరోయిన్ అంజలి ?



సక్సె స్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ప్రస్తుతం బాలయ్య బాబుతో ఓ సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ సినిమాలో మరో తెలుగు హీరోయిన్ కీలక పాత్రలో నటిచబోతుంది. హీరోయిన్ అంజలి బాలయ్య సరసన ఓ ముఖ్య పాత్రలో కనిపంచనుంది. అయితే ఆమెది హీరోయిన్ పాత్ర కాదు అని, విలన్ పాత్ర అని టాక్ నడుస్తోంది. హీరోయిన్ శ్రీలీల కూడా బాలయ్యకి కూతురిగా ఈ సినిమాలో నటిస్తోంది. ఇక జులై ఫస్ట్ వీక్ నుంచి ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ చేయనున్నారు.

కాగా ఈ సినిమాలో మరో హీరో కూడా నటిస్తాడని.. అది రవితేజనే అని గతంలో వార్తలు వచ్చాయి. రవితేజ పాత్ర ఇంటర్వెల్ లో వస్తోందట. ఫస్ట్ హాఫ్ అంతా చాలా సీరియస్ గా సాగుతూ.. ఇంటర్వెల్ కి సినిమా ఫుల్ కామెడీగా టర్న్ అవుతుందని తెలుస్తోంది. ఏది ఏమైనా తనదైన మార్క్ టైమింగ్ తో, తన మార్క్ డైలాగ్ లతో వరుస విజయాలను అందు కుంటున్నాడు అనిల్ రావిపూడి. అందుకే, అనిల్, బాలయ్య కలయికలో సినిమా అనగానే ఈ సినిమా పై భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి.

## హృదయం శబ్దం.. వెన్నెల వర్షం



హీరో రామ్ తొలిసారి పోలీస్ పాత్రలో నటిస్తున్న చిత్రం 'ది వారియర్'. ఇందులో ఆయన ఐపీఎస్ అధికారి సత్య పాత్రలో కనిపించనున్నారు. లింగుస్వామి దర్శకత్వంలో తమిళ, తెలుగు భాషల్లో తెరకెక్కించిన ఈ చిత్రం జూలై 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలో 'దడ దడ' అంటూ సాగే రెండో గీతాన్ని ఇటీవల అగ్ర దర్శకుడు గౌతమ్‌మీనన్ విడుదల చేశారు. 'దడదడమని హృదయం శబ్దం..నువ్వు ఇటుగా వస్తావని అర్థం..బడబడమని వెన్నెల వర్షం..నువ్వు ఇక్కడే ఉన్నావని అర్థం..నువ్వు విసిరిన విజిల్ పిలుపు ఒక గజల్ కవితగా మారే..' అంటూ చక్కటి కవితాత్మక భావనలు కలబోసిన ఈ గీతానికి శ్రీమణి సాహిత్యాన్నందించారు. దేవిశ్రీప్రసాద్ స్వరాల్ని సమకూర్చారు. 'శ్రావ్యమైన మెలోడీ ఇది. హైదరాబాద్‌లోని అందమైన లొకేషన్లలో చిత్రీకరించాం. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన లభిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం' అన్నారు. కృతిశెట్టి కథానాయికగా, ఆది పినిశెట్టి ప్రతినాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సుజీత్ వాసుదేవ్, సంగీతం: దేవిశ్రీప్రసాద్, మాటలు: సాయిమాధవ్ బుర్రా, నిర్మాణ సంస్థ: శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ఎన్.లింగుస్వామి.

## సాయి పల్లవికి గొడుగు పట్టిన రానా




### వర్షంలోనూ కొనసాగిన ట్రైలర్ ఆవిష్కరణ

కర్నూలు : ఈ నెల 17న విడుదల కానున్న 'విరాట పర్వం' చిత్రాన్ని ఆదరించాలని ప్రేక్షకులను చిత్ర యూనిట్ కోరింది. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కర్నూలులోని ఔట్ డోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో దగ్గుపాటి రానా మాట్లాడుతూ.. దర్శకులు వేణు ఉడుగుల చాలా గొప్ప సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారని తెలిపారు. కథానాయిక సాయి పల్లవి మాట్లాడుతూ.. ఈ సినిమా చేస్తున్నప్పుడు తనకు భయం వేసిందనీ, మన దేశంలో మాత్రమే ఇలాంటి కథ పుడుతుందన్నారు. ఇంతటి ప్రభావవంతమైన కథను రాయడం మంచి రచయిత వల్లే సాధ్యమవుతుందని కొనియాడారు. చిత్ర దర్శకులు వేణు ఉడుగుల మాట్లాడుతూ.. 1930 నాటి ఒక యదార్థ ప్రేమగాథ ఆధారంగా 'విరాట పర్వం' తెరకెక్కించామని తెలిపారు.

గాలి దుమారంతో అంతరాయం

ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గాలి వాన దుమారం రేపింది. స్టేజీ మీద ఏర్పాటు చేసిన ఎల్ఇడి స్క్రీన్‌లలో కొన్ని కింద పడిపోవడంతో కాసేపు అంతరాయం ఏర్పడింది. అప్రమత్తమైన పోలీసులు, నిర్వాహకులు కిందపడ్డ ఎల్ఇడిలను తిరిగి సిద్ధం చేశారు. అనంతరం సభ కొనసాగించారు.

## షారూఖ్, కత్రినాలకు కరోనా




న్యూఢిల్లీ : ఇటీవల కాలంలో రాజకీయ, సినీ ప్రముఖులు వరుసగా కరోనా బారిన పడుతున్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా, ప్రియాంక, అక్షయ్ కుమార్, కార్తిక్ ఆర్యన్‌లకు పాజిటివ్ అని తేలగా.. ప్రస్తుతం హోం ఐసోలేషన్‌లో ఉంటున్నారు. తాజాగా బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ దీని బారిన పడ్డారు. ఆదివారం ఆయనకు పాజిటివ్ అని తేలింది. కాగా, బాలీవుడ్ నటి కత్రినా కైఫ్ కూడా కరోనా సోకింది. అందుకే ఆమె ఐఫా 2022లో వేడుకల్లో పాల్గనలేదు. కాగా, షారూఖ్ ఖాన్ త్వరగా కోలుకోవాలని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ట్వీట్ చేశారు. తమ బ్రాండ్ అంబాసిడర్ షారుఖ్ ఖాన్ కరోనా పాజిటివ్ అని తేలినట్లు ఇప్పుడే తెలిసిందని, త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా, ఇటీవల ప్రముఖ బాలీవుడ్ బడా నిర్మాత కరణ్ జోహార్ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గన్న తర్వాత వీరంతా కరోనా పడినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం షారూఖ్ .. అట్లీతో దర్శకత్వంలో జవాన్‌లో నటిస్తున్నారు.

## మరోసారి జంటగా అలరించనున్న తలపతి విజయ్, సమంత



తమిళ స్టార్ హీరో తలపతి విజయ్, సమంత ఇప్పటికే కత్తి, తేరి, మెర్సల్ అనే మూడు సినిమాల్లో కలిసి నటించారు. మూడు సినిమాలు బ్లాక్ బస్టర్ గా నిలిచాయి. తాజాగా వీరి ఇద్దరి కంబినేషన్లో మరో సినిమా రాబోతుంది. ప్రస్తుతం విజయ్ వంశీ పైడిపల్లి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న విషయం తెల్సిందే. అయితే ఆ సినిమా తర్వాత విజయ్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమాలో సమంత హీరోయిన్ గా నటించబోతుంది అని తెలుస్తుంది.

## 14వ ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను గెలిచిన రఫేల్



14వ ఫెంచ్ ఓపెన్‌లో రఫెల్ నాదల్ ఫ్రెంచ్ ఓపెన్‌లో 14వ సారి విజేతగా నిలిచాడు. రోలాండ్ గారోస్ స్టేడియంలో జరిగిన ఫైనల్లో నాదల్ 6-3, 6-3, 6-0తో నార్వే ఆటగాడు కాస్పర్ రూడ్‌ను ఓడించాడు.బలమైన సర్వీస్‌లు, లోయలు, రిటర్న్‌లు మరియు డ్రాప్ షాట్‌లతో నాదల్ తన ప్రత్యర్థిపై తిరుగులేని పైచేయి సాధించాడు.ఓవరాల్‌గా నాదల్‌కి ఇది 22వ గ్రాండ్‌స్లామ్ టైటిల్.

## పెళ్ళికి సీఎం ఎం.కే. స్టాలిన్‌ను ఆహ్వానించిన నయన్-విఘ్నేష్



తమిళ లేడీ సూపర్ స్టార్ నయనతార, డైరెక్టర్ విగ్నేష్ ప్రస్తుతం పెళ్లి పనుల్లో బిజీగా ఉన్నారు. 2015లో నయన్ చేసిన 'నేనూ..రౌడీనే' మూవీ డైరెక్టర్ విగ్నేష్ శివన్ తో ప్రేమ వ్యవహారం మొదలైంది. నయనతార, విఘ్నేష్ శివన్ ల వివాహం జూన్ నెలలో అంగరంగ వైభవంగా జరగనుంది.ఇప్పటికే వీరిద్దరూ శుభలేఖలు కూడా పంచడం ప్రారంభించారు. ఈ క్రమంలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌ను పెళ్లికి ఆహ్వానించారు.నయనతార, విఘ్నేష్ శివన్‌లు స్వయంగా సీఎం ఎం.కే. స్టాలిన్‌ను కలిసి శుభలేఖను అందించారు. వీరితో పాటు కోలీవుడ్ ఇండస్ట్రీకి చెందిన కమల్ హాసన్, రజనీ కాంత్, అజిత్, విజయ్, సూర్య సహా పలువురు ప్రముఖులను కూడా వివాహానికి ఆహ్వానించినట్లు తెలుస్తోంది.

## విశాఖకు పర్యావరణ బ్రాండ్ అంబాసిడర్ గా

# భారత క్రికెటర్ శ్రీకర్ భరత్




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను జూన్-5వ తేదీ నుండి నిషేధించడమైనదని, విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ ఫ్రీ సిటీ గా తీర్చి దిద్దాలంటే విశాఖ నగర ప్రజల అవగాహన కొరకు ప్రముఖుల నుండి స్ఫూర్తిదాయకమైన సందేశాలు అవసరమంటూ, విశాఖకు పర్యావరణ బ్రాండ్ అంబాసిడర్ కావాలంటూ భారత క్రికెటర్ కె. శ్రీకర్ భారత్ ను జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ కోరారు. మంగళవారం జివిఎంసి కమిషనర్ ఛాంబర్లో భారక్త క్రికెటర్ శ్రీకర్ భరత్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో జూన్-5వ ఏదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించా మన్నారు. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వస్తువుల్ విరివిగా ప్రజలు వినియోగిస్తున్నారన్నారు. ఈ ప్లాస్టిక్ వినియోగం వలన సకల జీవ రాశులకు, మానవ ప్రాణాలకు హాని కలుగుతుందన్నారు. ప్రపంచ దేశాలు సైతం విశాఖ నగరాన్ని పరిశుభ్రత, అభివృద్ధిలో దిక్సూచిగా చూపుతున్నమన్నారు. నగరంలో ఈ ప్లాస్టిక్ వినియోగాన్ని కూడా అరికట్టి నట్లయితే విశాఖ నగరం పరిపూర్ణంగా ఉంటుందన్నారు. ఇప్పటికే నగర ప్రజలు వారి వారి ఇళ్ళలో వ్యర్థాలను వేరు చేసి జివిఎంసి సిబ్బందికి రోజూ అందిస్తున్నారన్నారు. ఇంటిలో తడి చెత్త నుండి ఎరువును తయారు చేసి మొక్కలకు ఉపయోగిస్తున్నరన్నారు. రోడ్లను, కాలువలను పరిశుభ్ర పరచడంలో జివిఎంసి పారిశుద్ధ్య సిబ్బంది నిత్య కృషీవరులన్నారు. ఇప్పుడు ప్లాస్టిక్ నిషేధం అమలుతో జివిఎంసి యంత్రాంగం ప్లాస్టిక్ వస్తువలకు ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని నిత్యం ప్రజలకు అవగాహన పరుస్తుందన్నారు. ఈ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి ప్రజల అవగాహన పరుచుటకొరకు మీ వంతుగా స్ఫూర్తిదాయకమైన సందేశాలనివ్వాలని, అందుకు పర్యావరణ బ్రాండ్ అంబాసిడర్ గా విశాఖ నగరానికి మీరు కావాలని క్రికెటర్ శ్రీకర్ భరత్ ను కమిషనర్ కోరారు. స్పందించిన క్రికెటర్ శ్రీకర్ భరత్ మాట్లాడుతూ, నేను కూడా విశాఖ నగర వాసినేనంటూ, విశాఖ నగరమంటే నాకు ఎనలేని ప్రేమ అని అన్నారు. నేను కూడా పర్యావరణ ప్రేమికుడనన్నారు. నగరంలో జివిఎంసి ప్లాస్టిక్ నిషేధిం చటం ఒక మంచి నిర్ణయమన్నారు. అందుకు నా వంతుగా సహాయాన్ని అందిస్తానన్నారు. ప్రస్తుతం ప్రపంచమంతా పట్టి పీడిస్తున్నది ప్లాస్టిక్ భూతమేనన్నారు. విశాఖ నగర ప్రజలు మంచి జీవన విధానాన్ని ఎప్పుడూ కోరుకుంటారన్నారు. పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. మా ఇంట్లో కూడా తడి చెత్త నుండి ఎరువును తయారు చేసి మొక్కలకు ఉపయోగిస్తామన్నారు. కూరగాయలు కడిగిన నీటిని కూడా బయట పడవేయకుండా నీటిని ఆదా చేసే మార్గంలో మొక్కలకు ఉపయోగిస్తున్నామన్నారు. జివిఎంసికి ఎప్పుడు, ఏ అవసరం లోనైనా ప్రజల అవగాహన కొరకు తన వంతు సందేశాన్ని ఇస్తానన్నారు. విశాఖ నగర ప్రజలందరూ "మన నగరం - మన బాధ్యత" అనే నినాదంతో ప్లాస్టిక్ వాడకానికి స్వస్తి చెప్పాలని, ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించాలని, ముఖ్యంగా ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు బదులుగా వస్త్ర, నార, పేపర్ సంచులను మరియు గాజు, స్టీలు తదితర వస్తువులను మాత్రమే ఉపయోగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సపోర్ట్ వైజాగ్ ప్లకార్డును మరియు ప్రజలు వస్త్ర సంచులనే వాడాలంటూ వస్త్రసంచులను కమిషనర్ తో కలిసి క్రికెటర్ శ్రీకర్ భరత్ ప్రదర్శించారు.

అనంతరం విశాఖ నగరానికి పర్యావరణ బ్రాండ్ అంబాసిడర్గా అంగీకరించినందుకు కమిషనర్ శ్రీకర్ భరత్ కు కృతజ్ఞతలు తెలిపారు.

విశాఖ నగర వాసి అయిన భారత క్రికెటర్ కె. శ్రీకర్ భరత్ ను విశాఖ నగరానికి పర్యావరణ బ్రాండ్ అంబాసిడర్ (ఎన్విరాన్మెంటల్ బ్రాండ్ అంబాసిడర్)గా నిర్ణయిస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేయమని సూచించారు. అనంతరం దుశ్శాలువ, మెమొంటోను శ్రీకర్ భరత్ కు కమిషనర్ అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, పిఆర్ఓ ఫణిరాం తదితరులు పాల్గొన్నారు.

## అతిపెద్ద డిస్ప్లేస్మెంట్ వెస్సల్ను బెర్తింగ్ చేయడం ద్వారా

# మరో మైలురాయిని చేరుకున్న గంగవరం పోర్ట్



గాజువాక (విజయభాను న్యూస్ ) : గంగవరం పోర్ట్ నౌకాశ్రయంలో అతిపెద్ద డిస్ప్లేస్మెంట్ వెస్సల్ను బెర్తింగ్ చేయడం ద్వారా మరో మైలురాయిని చేరుకుంది. ఈ వెస్సల్ ఎంవీ మరన్ ఫిడెలిటీ 2,21,083 మెట్రిక్ టన్నులు ,1,85,000 మెట్రిక్ టన్నుల కార్గో పార్శిల్ను అదానీ ఎంటర్ప్రైజస్ లిమిటెడ్ తరపున తీసుకువచ్చింది. దీనిని పోర్ట్ సిబ్బంది, మేనేజ్మెంట్ అతి జాగ్రత్తగా లంగరు వేశారు. గంగవరం పోర్ట్ వద్ద ఇప్పటి వరకూ నిర్వహించిన అత్యధిక డిస్ప్లేస్మెంట్ 2,05,429 మెట్రిక్ టన్నులు కాగా దానిని జీపీఎల్ అతి సులభంగా అధిగమించింది. ఎంవీ మరన్ ఫిడెలిటి ను విజయవంతంగా బెర్త్ చేయడమన్నది భారీ నౌకలను సైతం పోర్ట్ వద్ద నిర్వహించే సామర్థ్యం వెల్లడించడం మాత్రమే కాదు, భారత ఉపఖండం వ్యాప్తంగా వాణిజ్యం మెరుగుపరచడంలో జీపీఎల్ పాత్రను పునరుద్ఘాటిస్తుంది. భారీ పరిమాణంలోని నౌకలను జీపీఎల్ ఆకర్షించడం కొనసాగించడంతో పాటుగా భారతీయ కార్గోలకు ప్రాధాన్యతా గేట్వేగా తమ స్థానం పునరుద్ఘాటిస్తోంది. ఈ పోర్ట్ అత్యధిక లోతుతో అత్యాధునిక మౌలిక సదుపాయాలను అందించడంతో పాటుగా మల్టీ పర్పస్ కార్గో బెర్త్సను సైతం అందిస్తుంది. ఇవి వేగవంతంగా కార్గో కదలికలకు తోడ్పడతాయి. వైవిధ్యమైన బల్క్ ,బ్రేక్ బల్క్ కార్గో గ్రూప్స్ కోసం సమర్థవంతమైన కార్గో హ్యాండ్లింగ్ సేవలను వినియోగదారులకు అందిస్తుంది.

ఈ సందర్భంగా గంగవరం పోర్ట్ ప్రతినిధి మాట్లాడుతూ తమ టీమ్ చేరుకున్న విజయం,నూతన లక్ష్యాలను చేరుకోవడంలో వారి దృష్టి పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాము.

భారీ కార్గో పార్శిల్స్ వెస్సల్స్ను నిర్వహించే అసాధారణ సామర్థ్యం, అత్యాధునిక మౌలిక వసతులు గంగవరం పోర్ట్కు ఉన్నాయి. ఈ పోర్ట్ తో పాటుగా దాని సంబంధిత సదుపాయాలు, మెటీరియల్ హ్యాండ్లింగ్ వ్యవస్థలు ఆసియాలో అత్యాధునికమైనవి. భద్రత పరంగా అత్యున్నత ప్రమాణాలనూ కలిగి ఉన్నాయి. నిరంతర దృష్టి, వృద్ధి, అభివృద్ధి తో గంగవరం పోర్ట్ ఇప్పుడు నూతన శిఖరాలను కార్గో నిర్వహణ పరంగా చేరుకోగలదని నమ్మకంతో ఉన్నామని గంగవరం పోర్ట్ అధికార ప్రతినిధి తెలిపారు.

# ఆత్మకూరు ఉపఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తి

నెల్లూరు: ఆత్మకూరు నియోజకవర్గం ఉపఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తి అయ్యింది. ఈ మేరకు వివరాలను వెల్లడించారు రిటర్నింగ్ అధికారి హరేంద్ర ప్రసాద్. ఇవాళ(మంగళవారం) 28 నామినేషన్లకు స్క్రూట్ని ప్రక్రియ జరిగిందని, వివిధ కారణాల వల్ల 13 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని తెలిపారాయన.

ఇదిలా ఉంటే.. ఆత్మకూరు ఉపఎన్నికలో ప్రస్తుతానికి పదిహేను మంది ప్రస్తుతం బరిలో ఉన్నారు. ఈ నెల 9వ తేదీ మూడు గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది.




# ఈపీడీసీఎల్ సీఎండీ సంతోష్ కుమార్ ని కలిసిన కె.కె రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్) : ఏపీఈపీడీసీఎల్ సి.ఎం.డి సంతోష్ కుమార్ ని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు మంగళవారం కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గం లో గల పలు సమస్యలను ఆయనకు వివరించి వినతిపత్రం అందజేశారు. ఇటీవలే గడపగడపకు తిరిగినప్పుడు తెలుసుకున్న కొన్ని సమస్యలు మరియు కొండవాలు ప్రాంతాల్లో ఎలక్ట్రికల్ పోల్స్ , స్ట్రీట్ లైట్స్ గురించి చర్చించారు.

# సీడీఎస్ నియామకం.. రూల్స్ మార్చిన కేంద్రం

దిల్లీ: దేశ తదుపరి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) నియామకం చేపట్టే ముందు కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. సీడీఎస్ నియామకానికి అర్హత పరిధిని మరింత పెంచుతూ సర్వీసు నిబంధనల్లో సవరణలు చేసింది. ఈ మేరకు కేంద్ర రక్షణ శాఖ మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. తాజా సవరణలతో త్రీ స్టార్ అధికారులు, రిటైర్డ్ అధికారులు సీడీఎస్ పదవికి అర్హులు కానున్నారు. ఈ నోటిఫికేషన్ ప్రకారం.. లెఫ్టినెంట్ జనరల్ సమానులు, జనరల్ సమానులు, లేదా లెఫ్టినెంట్ జనరల్/జనరల్ ర్యాంక్తో రిటైర్ అయిన అధికారుల(వయసు 62ఏళ్ల మించకూడదు)ను కూడా సీడీఎస్ పదవికి ఎంపిక చేసేందుకు వీలు లభించనట్లయింది. అటు ఎయిర్ఫోర్స్లో ఎయిర్ మార్షల్, ఎయిర్ చీఫ్ మార్షల్ లేదా ఇదే ర్యాంక్తో రిటైర్ అయిన అధికారులను సీడీఎస్గా నియమించొచ్చు. నావికాదళంలోనూ ఇదే నిబంధనలు వర్తించనున్నాయి. అంటే.. త్రివిధ దళాల్లో రెండో అత్యధిక ర్యాంక్ అధికారులు కూడా తమ చీఫ్(ఆర్మీ, నేవీ, ఎయిర్ఫోర్స్)లను దాటుకుని సీడీఎస్ పదవి చేపట్టే అవకాశం ఉంటుంది.దేశ తొలి సీడీఎస్గా బాధ్యతలు చేపట్టిన జనరల్ బిపిన్ రావత్ గతేడాది జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ఆయన సతీమణి కూడా ప్రాణాలు కోల్పోయారు. రావత్ మరణంతో సీడీఎస్ పదవి ఖాళీ అయ్యింది. అప్పటి నుంచి తదుపరి సీడీఎస్ను నియమించేందుకు కేంద్రం కసరత్తులు చేస్తూనే ఉంది.

# అంబరాన్ని అంటిన శ్రీ పైడితల్లమ్మ పండుగ మహోత్సవం

**- అమ్మవారిని దర్శించుకున్న మంత్రిముత్తంశెట్టి శ్రీనివసరావు - జనాలను అలరించిన భారీ వినోద కార్యక్రమాలు**



సింహాచలం(విజయభాను న్యూస్): సింహాచలం గ్రామప్రజల ఆరాధ్య దేవతశ్రీ శ్రీ శ్రీ పైడితల్లమ్మ పండుగ మహోత్సవం సంబరాలు అంబరాన్ని అంటాయి .పండుగ సందర్భంగా వేకువజా మునుండే మహిళా భక్తులు అమ్మవారి ఆలయంవద్ద బారులుతీరి అమ్మవారికి పసుపుకుంకుమలు సమర్పించారు. పండుగ సందర్భంగా రకరకాల వేషాలతో వేషధారణలతో జనాలను అలరించారు.

పండుగ పురష్కరించుకొని బంధు వులతో ప్రతీ ఇల్లు నిండిపోగా పురవీ ధులన్నీ జనకోలాహలంతో నిండింది . సాయంత్రం అమ్మవారి ఘటాలు అనుపుమహోత్సవంలో అమ్మవారితో పాటుగా మహిళాభక్తులు అమ్మావారితో బారీగా తరలిరాగా భక్తులు అమ్మవారి పసుపుకుంకుమలు ఫలపుష్పాలు అందజేసి అమ్మవారికి పుజలుచేశారు. మెయిన్ రోడ్డులో ఏర్పాటుచేసిన



రాజకీయపార్టీల స్టేజీలు బారీ కార్యక్రమాలతో జనాలను ఉర్రూతలూగించారు హుషారెత్తే పాటలతో ప్రత్యేక ప్రోగ్రాములతో అలరించారు పండగ సందర్భంగా క్రికెట్ టౌన్మెంట్లో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం అమ్మవారి ఘట్టాలను శతకం పట్టునుండి అమ్మవారి ఆలయానికి చేర్చడంతో అనుపు మహొత్సవం ఘణంగా ముగిసింది పండుగ సందర్భంగా భీమిలీ ఎ మ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు సింహాచలం దేవస్థానం ఈ ఓ సూర్య కళ ట్రస్ట్ బోర్డు సభ్యులు అమ్మవారికి దర్శించుకుని పూజలు చేశారు.

# పర్యావరణ క్షీణతకు మానవ చర్యలే కారణం

## - ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్




ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్ ) : : పర్యావరణ క్షీణత చెందడానికి మానవుని చర్యలే కారణమని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం హ్యూమన్ జెనిటిక్స్ విభాగంలో ఏయూ, ఏషియన్ మెరైన్ కన్జర్వేషన్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచ పర్యావరణ, ప్రపంచ సముద్ర దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచర్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ సహజ వనరులను విచక్షణా రహితంగా వినియోగించడం జరుగుతోందన్నారు. వీటికి ప్రత్యామ్నాయాలను అన్వేషించడం ఎంతో అవసరమన్నారు. నదులు కలుషితం కావడం, కనుమరుగు కావడం కూడా చూస్తున్నామన్నారు. సముద్రాలలో చమురు తెట్లు ఏర్పడటం వలన వేలాది జీవజాలాలు దెబ్బతింటున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణను ప్రథమ బాధ్యతగా స్వీకరించడం ఎంతో అవసరమన్నారు. ప్రకృతి అనేక వనరులను మనకు ఇస్తోందని, వీటిని మనం దుర్వినియోగం చేయడం, నాశనం చేయడం పరిపాటిగా మారిందన్నారు. భవిష్యత్తులో పర్యావరణ నిర్వహణ, పరిరక్షణ రంగాలలో నిపుణులను తీర్చిదిద్దే దిశగా ఎంబిఏ, ఎమ్మెస్సీ కోర్సులను సైతం నిర్వహిస్తామన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

ఏయూ ముందడుగు వేస్తూ పర్యావరణ ఇంజనీరింగ్లో కోర్సులను సైతం ప్రారంభించిందన్నారు. పర్యావరణ సంబంధ సమస్యలకు పరిష్కారాలు చూపే దిశగా పరిశోధనలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఆసియన్ మెరైన్ కన్జర్వేషన్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అనుపమ్ గోష్, అద్యక్షులు ఆచార్య పి.అప్పారావు, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ జి.మణి కుమార్ తదితరులు ప్రసంగించారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com